Reg. No. 1118.

దినపత్రికలలో

శ్రీ ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Monday, 8-3-43 No 297

చర్చింపరాని అంశములేవి?

(*)

రామదాసు పంతులుగారి ప్రశ్న

(స్వకీయవిలేఖిని)

బెజవాడ, మార్చి 6:—

ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులగు రావు బహదూర్ ఏ. రామారావుగారు ఆంధ్రమహాసభలు జరుపుకొనుటకు ప్రభుత్వమువారికి ప్రాసినదానికి మద్రాసుప్రభుత్వ ప్రధానకార్యదర్శిగారు ఇచ్చిన జబాబున శ్రీ వేమవరపు రామదాసు పంతులు గారికి చూపించి వారి అభిప్రాయమును మా విలేఖిని అడుగగా వారు ఈ క్రిందివిధంగా సెలవిచ్చిరి:

మద్రాసుప్రభుత్వప్రధానకార్యదర్శిగారు ఇచ్చిన జబాబురందు రాజకీయము లనగా ఏవో పేర్కొనివుండలేదు. పలానా విషయము సభలో చర్చించరాదని నిర్దుష్టముగా వున్నచోట బాగుండేది. ఈ విషయమై ఆంధ్ర మహాసభ అధ్యక్షులు సర్ విజయరాగారు ఏ విధమైన ఆందోళనకింగు ఇవ్వనని చెప్పుట సమంజసముగానే యున్నది.

గవర్నమెంటుభయము

ఆసభలో మన నాయకులు మహాత్మా గాంధీగారు వుపవాసవ్రతము చేయుటను గురించి అది భగవత్కృపవలన నిరపాయముగా ముగించుటను గురించిన్నీ యీ వుపవాససందర్భమున అభిప్రాయభేదములు కలిగి రాజీనామాల నిచ్చిన వైస్‌రాయి కౌన్సిలు సభ్యులను ఆనే, సర్కార్, మోడిగారల అభినందించుదురని గవర్నమెంటు అభిప్రాయపడివుండవచ్చును. అట్టి విషయములు, విషయనిర్ధారణసభ మహాసభల నిర్ణయములకు వదిలివేయవలసియుండెను.

మరియు ఆంధ్రరాష్ట్ర ప్రతిష్ఠాపన విషయమై, కేవలం రాజకీయములకు సంబంధించినదికాదు. రాష్ట్రసమస్య అన్ని రాజకీయ పక్షములకు గవర్నమెంటు వుద్యోగులకి అందరికి సంబంధించినదనియు ప్రత్యేకం ఏ రాజకీయపక్షకు చెందినదికాదని ఆహ్వాన సంఘాధ్యక్షులగు రామారావుగారు ప్రాసిన వుత్తరమువల్ల తెలియుచున్నది.

గాంధిగారి వుపవాసవ్రతమును గురించి వారిని విడుదల చేయుటను గురించి ఢిల్లీ సెక్రటేరియట్ ఇతర గవర్నమెంటువుద్యోగులు మొదలగువారు అనేక విన్నపములు గవర్నమెంటుకు పంపినట్టు మనము వినియున్నాము. అంతమాత్రం స్వతంత్రము కూడా ఆంధ్రమహాసభకు లేదనుట హాస్యాస్పదము. ఇప్పటికయినను గవర్నమెంటు ఏరాజకీయములను చర్చించరాదో వివరముగా అధ్యక్షులకు ప్రాసితెలుసుకొనుట మంచిదిన్నీ అవసరమున్నూ అయివున్నది. సభాధ్యక్షులుకూడా గవర్నమెంటుకువ్రాసి వివరములు తెలిసికొనుట వుచితము. అంతవరకు సభావేర్పాటులు రద్దు చేయకుండా చందాలు తిరిగి ఇచ్చివేయకుండావుండుట మంచిదని నాఅభిప్రాయం

శ్రీ రామదాసుపంతులుగారు జబ్బుగా నున్నారు. వారు సోమవారం రాత్రి మెయిలులో బయలుదేరి మద్రాసు వెళ్ళనున్నారు.

ఉపవాస దీక్ష ముగింపు

(*)

దేశమంతటా ప్రార్థనలు సభలు

బొంబాయి, మార్చి 7:—

గాంధిమహాత్మునిదీక్ష సంతృప్తికరముగా ముగిసినందుకు నేడు ప్రజలు దేశమునందంతటను ప్రార్థనలను జరుపవలెనని భారతనాయకులు పలువురు ప్రకటించినందున బొంబాయిలో అన్ని పేటలలోను ప్రజలు నేడు భగవత్ప్రార్థనలను జరిపిరి.

పార్సీ మతమువారి అంజుమాను అగ్నిదేవాలయములో చాలమంది పార్సీలు సమావేశమై ప్రార్థనలను సలిపిరి.

కరాచీ

కరాచీలో నేడు అన్ని దేవాలయములలోను ప్రార్థన మందిరములలోను ప్రార్థనలు జరుపబడెను. త్వరలోనే ప్రపంచమునందంతటను శాంతి యేర్పడునట్లును గ్రహింపుమని హిందూ ప్రజలు భగవంతుని ప్రార్థించిరి.

కరాచీ పాల్సిపట్టణములో ఒక సరుద్వారములో అన్ని రాజకీయ పక్షములవారును సమావేశమైరి. వీరందరును కలసి ప్రార్థనలను జరిపిరి.

అహమదాబాదు

నేడు అహమదాబాదులో శ్రీమతి విద్యాగౌరి నీలకణ్ఠగారి అధ్యక్షతకింద సభ జరిగినది. ఆ సభకు వచ్చినవారందరును కలసి ప్రార్థనలను జరిపిరి. అహమదాబాదులో అన్ని పేటలలోనుకూడా ప్రార్థనలు జరిగినవి.

సింధు ముస్లింలీగు సభలో చర్చ

కరాచీ, మార్చి 7:—

ఈనెల 14 తేదీని కరాచిలో అసెంబ్లీ హాలులో సింధు రాష్ట్రీయముస్లింలీగు కార్యసంఘసభ జరుగుతుంది. ఆ సభలో గాంధి మహాత్ముని నిరాహారదీక్షను గురించి కూడా చర్చజరుగుతుంది. "గాంధిమహాత్ముని దీక్ష సంతృప్తికరముగా జరిగినందుకు ముస్లిములందరును కూడా ప్రార్థనలను జరుపవలెను." అని సింధు ముస్లింలీగు అధ్యక్షుడును సింధులో హోము మినిస్టరును అయిన యమ్. హెచ్. గజదరగారు చేసిన విజ్ఞప్తి పత్రికలలో ప్రకటించబడెను. దీనిని గురించి కూడా యీసభలో ఆలోచించబడును.

(అ. ప్రె.)

చైనా స్త్రీల యుద్ధకృషి

(*)

చాంగ్‌కైషేక్ సతి వివరణ

(అమెరికా) మెసాచుసెట్సు, మార్చి 7:—

చీనా ప్రధాన సేనాని మార్షలు చాంగ్‌కయిషేకుగారి సతీమణిగారు యిపుడు అమెరికాలో సంచారముచేయుచున్నారు. ఈమె నేడు మెసాచుసెట్సులో వెల్లెస్లీ కాలేజికి వచ్చిరి. ఈమె యీకాలేజీలోనే నదిని బి. ఏ. పట్టమును బడసిరి. ఈ యుద్ధములో చీనాలోని స్త్రీలు చేయుచున్న పనినిగురించి యీమె విద్యార్థులతో నిటుల తెలిపిరి. "నే నీ కళాశాలలో చదువుచున్న రోజులలో ప్రపంచమునందంతటను రక్తపు వరదులు మాత్రమే ప్రవహించుచుండెను. ఇపుడిరక్తపునదులు మహాసముద్రములుగా మారినవి. ప్రపంచమునందు అన్ని దేశములలోను శాంతి యేర్పడవలెను అన్ని జాతులకును శాశ్వతమైన పొందికభావమును సహకారమును కలుగవలెను దీనికి మీరేమిచేసెదరు?

చైనాలోని స్త్రీలు

చీనాలో విప్లవము కలిగిన పిమ్మట కాలములో చీనాస్త్రీలు బయటకు తలచూపకుండా రహస్యస్థలములలోనే యుంచబడిరి. ఇపుడు మా దేశములోని స్త్రీలందరును బహిరంగముగా దేశసేవ చేయుచున్నారు. వెనుక అంతఃపురములలోని స్త్రీలు భోగభాగ్యములతో తులదూగుచుండిరి. ఇపుడవి అన్నియును పూర్తిగా తొలగిపోయినవి. వెనుకటిరోజులలో చీనాలో భాగ్యవంతులస్త్రీలకు మాత్రమే యిట్టి భోగాపద్ధతి వుండేది. వ్యవసాయదారులు కష్టజీవులునైన సామాన్యసంసారుల స్త్రీలకు వెనుక కూడా స్వేచ్ఛ హెచ్చుగానే వుండేది. ఇప్పుడు చీనాలో మిక్కిలి శ్రీమంతులైన వారి స్త్రీలుకూడా బీదస్త్రీలతో సమానముగా దేశసేవచేస్తున్నారు. ఇప్పుడు చీనాలో వెనుకటి స్థితిగతులు పూర్తిగా మారిపోయినవి. సుఖసాధనములన్నియును తొలగిపోయినవి. పిటితోపాటు స్త్రీలభోగాపద్ధతి కూడా తొలగిపోయినది.

"విద్యావిషయములో పురుషులకు గల అవకాశము లన్నియును పూర్తిగా స్త్రీలకు కూడా వుండవలెను" అని చీనా రాజ్యాంగ విధానములో 48 వ నిబంధనలో స్పష్టముగా నున్నది.

సమాన హక్కులు

అయిదున్నర యేళ్లనుండి చీనాలో యుద్ధము జరుగుచున్నది. ఈ రీత్యా యేళ్లలోను చీనా స్త్రీలలో అపరిమితమైన అభివృద్ధికలిగినది. ఇప్పుడు స్త్రీలకును పురుషులకును నిజముగా అన్నివిషయములలోను సమానహక్కులు యేర్పడినవి. చీనాలో అన్ని రాష్ట్రములోను యిపుడు జపానువారి ఆధీనములోనున్న రాష్ట్రములలో కూడా చీనాస్త్రీల సహాయసంఘములున్నవి. ప్రతి రాష్ట్రములోను వక సంఘమున్నది. శరణాగతులకును, గాయములు తగిలినవారికిని, అనాథులైన బిడ్డలకును చీనాస్త్రీలు సేవ చేయుచున్నారు. వస్తువుల నిర్మాణములో అధికముగా పాల్గొనుచున్నారు. వెనుకటి రోజులలో సంఘములో భర్త గౌరవస్థానమును బట్టియే భార్య గౌరవస్థానము కూడా యేర్పడుచుండెను. ఇపు డీపద్ధతి పూర్తిగా మారిపోయినది. ఇపుడు స్వతంత్రముగా స్త్రీలు చేయుచున్న దేశసేవనుబట్టియే వారికి గౌరవస్థానము యియ్యబడుచున్నది."

కలకత్తాలో లోకచుక్క

కలకత్తా, మార్చి 7:—

కలకత్తాలో వెయింటునేవియర కళాశాలలోని నక్షత్రశాలవారు నే డిటుల ప్రకటించిరి.

"గ్రేటుబేరు అనే నక్షత్రసముదాయములో లోకచుక్క కనబడెనని నిన్న తెలుపబడిన విషయము నిజమే. ఇది అందరికిని మామూలుకనులతో చూస్తేకూడా కనపడ్డది. గమ్మా అనే నక్షత్రమువద్దనుండి యీ లోకచుక్క జెటా అనే నక్షత్రమున్నపునకు జరుగుచున్నది. ఈ రెండు నక్షత్రములకును మధ్యనున్నదూరములో మూడవవంతును గత రెండువారములలోను యీ లోకచుక్క దాటగలిగినది. ఇపుడు దీని ప్రకాశము తగ్గిపోవుచున్నది. ఇది త్వరలోనే పూర్తిగా అదృశ్యమగును."

(అ. ప్రె.)

అది యొక మహాయజ్ఞం

(*)

దానిని కన్నులార జూచు భాగ్యం నాకులభించింది

—డా॥ బి. సి. రాయి

కలకత్తా మార్చి 7 —

గాంధి మహాత్ముని నిరశనదీక్ష జయప్రదముగా పరిసమాప్తమైనందుకు భగవంతునికి వందనము లర్పించుటకుగాను దర్భంగాహౌలులో విశ్వవిద్యాలయోపాధ్యాయులను, విద్యార్థులను సభచేసిరి. ఆసభలో వైద్యశిఖర వహించుచు డా॥ బి. సి. రాయ్‌గారిట్లు చెప్పిరి —

ఉపవాసము పరిసమాప్తమైన తరువాత మహాత్ముడు ఇట్లు చెప్పెను —

ఈ సారి భవంతుడు నా ప్రాణ మెంగుకు రక్షించెనో నాకు తెలియదు నేనేదో గొప్పపని సాధింపవలసి యుండుటచేతనే భగవంతుడు నా ప్రాణము రక్షించియుండును.

మహాభక్తుని తపస్సు

మహాత్మునికి ప్రాణాపాయము లేకుండ చేసినందుకు భగవంతునికి హృదయపూర్వకముగా అనేక ధన్యవాదము లర్పించుచున్నాను ఇన్నాళ్లనుండియు నే నొ మహాభక్తుని తపస్సును కళ్లారా వీక్షించితిని ఉపవాసము ఒక మహాయజ్ఞము వంటిదిగా నుండెను ఉపవాస ప్రారంభమునుండియు అంతమువరకు జరిగిన సంఘటనలను విచారించుచో, ఉపవాస మంతయు నొకయజ్ఞములో వంతగ్నిగుండముగా నుండవలెనని మహాత్ముడు భావన చేసినట్లు స్పష్టముకాగలదు కొన్ని మరణములకు లోబడే తాను ఉపవాసము ప్రారంభింప సిద్ధముగా నుండెనని ప్రథమమునే ఆయన ప్రభుత్వమువారికి తెలిపెను. 'శక్త్యానుసారము' తాను ఉపవాసము గావించుచుండెనని గూడ ఆయన తెలిపెను. 'శక్త్యనుసారము' అనుమాటఅర్థమును ప్రజలు సరిగా గ్రహింపలేదు. 'ప్రాణముపోవువరకు నిరాహార దీక్ష చేయుట' అనుపదమును 1932 సం॥ లో మహాత్ముడుపయోగించెను. ప్రాణము పోవువరకు యిప్పుడు ఉపవాసము చేయుటలేదు గనుక 'శక్త్యనుసారము' ఉపవాస దీక్షయని మహాత్ముడు చెప్పెను. మరణమాసన్నమగువరకు తాను ఉపవాసము చేయుటలేదనియు, తపశ్చర్యకుగాను 21 రోజు లుపవసించు టవసరమయ్యెననియు ఈ సందర్భమున ఆయన నిశ్చితముగా చెప్పియుండెను.

నిమ్మపండ్ల ఉపయోగము

మహాత్మునికి ప్రాణాపాయము కలుగునను భయము మొదటి రోజులలో నేర్పడియుండెను కాని ఆయన జయప్రదముగా ఉపవాసదీక్ష ముగింపగలిగెను. మానవమాత్రు లూహింపజాలని విషయములు స్వర్గమర్త్యలోకములయందెన్నెని యుండును గదా!

తనకు స్నేహితప్పచో ఎట్టి ఆహారము సాధంగరాదని మహాత్ముడు వైద్యులతో చెప్పియుండెను. వైద్యులాయన కోర్కెను మన్నించిరి. వికారమువల్ల నీటిని పైకము పుచ్చుకొన వీలుకానిచో నీటిలో పొటాషియము సైట్రేటు, సోడియము సైట్రేటు, తియ్యని నిమ్మపళ్లను పైకము పుచ్చుకొన ఆయన సిద్ధముగా నుండెను. తన కవసరమైన నీటిని పుచ్చుకొన గలిగినప్పుడు నిమ్మపళ్ల రసమును గూడ ఆయన మాని వేసెను. ఉపవాసమువలన దేహములో నేర్పడు అన్యపదార్థమును వెడలించుటకు మహాత్ముడు నీటితో నిమ్మపళ్ళ రసము పుచ్చుకొనెను. దేహము నుండి అన్యపదార్థమును వెడలించుటకు మరియొక మార్గము లేదు.

భగవద్ధ్యానము

ప్రార్థనతో మహాత్ముడు ఉపవాసము ప్రారంభించెను. ప్రార్థనతో అంతము గావించెను. ఉపవాస కాలములో అహర్నిశము ఆయన భగవద్ధ్యానము నందే నిమగ్నుడై యుండెను. వైద్యులు, నర్సులు ఉపచారము చేయుచున్న సమయమున ఆయన యెల్లప్పుడు పరాత్పరునిధ్యానము నందు నిమగ్నుడై యుండెను. మృత్యుదేవతతో ఆయన పోరాడిన విధము, తన ఉపవాసము నిర్విఘ్నముగా పరిసమాప్తము కావలెనని ప్రతి నిమేషము ఆయన వేచి యుండిన విధము తిలకించగలుగుట నాభాగ్యవిశేషము. మేమొక మహాయజ్ఞమును చూచుచున్నట్లుండెను; మహాభక్తుని ప్రార్థనలను తిలకించుచున్నట్లుండెను. ఈ ప్రార్థనలైన తరువాత భగవత్, సాక్షాత్కారము పొందుటకై ఆయన నిమీలితలోచనుడై, తలుపుల కౌనుకొని కూర్చుండియుండెను. తరువాత ఆయన ఉపవాస దీక్ష ముగించెను.

గాంధిమహాత్ముడు మనకు దక్కెను. ఆయనను రక్షించుట కేదేవుడద్దుపడెనో మాకెవ్వరికిని తెలియదు. ఉపవాసమును ఆపివేయాలో ఆయన బ్రదుకుట దుర్లభమనిగూడ మేమొకసారి ప్రకటన గావించియుంటిమి. ఆయన బ్రదుకడని మేము భయపడితిమి. ఆదినము దుర్దినము. ఆనాటి సాయంకాలము, రాత్రి, మరునాడు ఉదయమునందలి ప్రతి ఘడియ విషమఘడియగా నుండెను. భగవంతుని దయవల్ల ఈ విషమస్థితి తొలగి ఆయన ప్రాణము దక్కెనది. ఇంకా అనేక సంవత్సరములాయన జీవించి, మనలో నుండుగాక యని భగవంతుని ప్రార్థించుచున్నాము.

హోరాస్ అలగ్జాండరుగారు

ఉపవాసము చేయుచున్నప్పుడు మహాత్ముని రెండుపార్లు చూచిన హోరాస్ అలగ్జాండర్ గారు (ఫ్రెండ్సు అంబ్యులెన్సు యూనిట్ ప్రధానాధికారి) ఈ క్రింది విధముగా చెప్పెను:—

మహాత్ముని నిరాహారదీక్షకు మరెట్టి ప్రాముఖ్యమున్నను మరల దేశమునకై ఆత్మార్పణ చేయుటకే ఆయన ఈ దీక్షను ప్రారంభించెనని నేను తలచుచున్నాను. భారతదేశముయొక్కయు, ప్రపంచముయొక్కయు పాప పరిహారముకొరకును, తిరిగి ఆత్మార్పణము చేయుటకును ఈ దీక్ష యుద్దేశింపబడెనని నేను తలచుచున్నాను. అనేక కష్టముల పాలగుచున్న మానవకోటికై మనము మన ప్రాణముల నర్పణ చేయవలెనని ఆయన సందేశ మంపుచున్నాడు. ఈ ఉపవాసము ప్రత్యేకముగా భారత దేశమున కెంతవరకు సంబంధించి యున్నదో, ప్రపంచమంతటికి యెంతవరకు సంబంధించియున్నదో మనలో నెవ్వరు కెప్పజాలరు.

త్వరలోనే పూర్తిఆరోగ్యం

శ్రీ దేవదాసు గాంధిగారి ప్రకటన

బొంబాయి మార్చి 7 —

గాంధిమహాత్ముని చూచి పూనా నుండి తిరిగి వచ్చిన దేవదాసుగాంధిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు —

నా సోదరుడు నేను నిన్న గాంధీజీని చూచి సెలవు పుచ్చుకొంటిమి. ఉపవాసమతమైన నాటి నుండియు మేము మహాత్ముని పూర్వకంటె రోజుకు 4 గంటలు కాలము గడుపుచుంటిమి. శుక్రవారము నాడు నేను కొన్ని గంటలు గాంధిజి చెంతనుంటి. నన్ను మాట వాస్తవము కాదు ఆయన కోలుకొనుచున్న సమయమున ఇంకా కొన్నిరోజులు ఆయన నను చూచు నవకాశమున్న బాగుండెడిది. మా అమ్మ శరీర మానసికశక్తి ఆదుర్దాకు కారణమగుచున్నది మేము వెళ్లుచుండుచో ఆమెకు కొంత ధైర్యముగా నుండును

ఆరోగ్యాభివృద్ధి

గాంధిమహాత్ముని ఆరోగ్యమభివృద్ధి యగుచున్నది ఆయన లేచి తిరుగుట కింకను 15 రోజులు పట్టును ఉపవాసము జయప్రదమైనందుకు సంతోషింపవచ్చును

ఉపవాసఫలితములను నేను నిర్ణయింపబూనుకొనను చరిత్రయే తెలుపగలదు. కాని ఉపవాస సమయమున జరిగిన ఒకటి రెండు సంఘటనల విషయమై మాత్రము ప్రస్తావించెదను. నిరాహారదీక్ష సమయమున మహాత్మునికి జాబులు విశేషముగా వచ్చెనని పత్రికలలో ప్రకటింపబడెను. కాని యెట్టి ఉత్తరములు ఆగాఖాను పాలెసు చేరలేదు.

తియ్యని నిమ్మపండు గాథ

తియ్యని నిమ్మపండు కథ ఒకటి వ్యాపించియున్నది. తియ్యని నిమ్మపండను ఫలముచే నే నెరుగను. ఇట్టి సందర్భమున తేనె, గ్లూకోజు మున్నగు తియ్యని పదార్థములను నీటిలో కలిపిరని విదేశీయ విలేఖరులు నిర్ణయించుకొనుట సహజమే. మొసాంబీ సంత్రాఫలములను రెంటిని ఆంగ్లమున ఆరంజి అనుచున్నారు. ఈ మొసాంబీ ఫలరసమునే నీటిలో కలిపియిచ్చిరి. మరేమియు కలుపలేదు. మహాత్ముడు నీటిని త్రాగజాలనిస్థితి యేర్పడ్డప్పుడు నిమ్మరసమునకు బదులు నారింజరసము నిచ్చిరి. రెండు రోజులు మహాత్ముడు నీటినిత్రాగుట దుర్ఘటమయ్యెను. ఒక్కఔన్సు త్రాగుటకు 5 నిమిషములు పట్టెను. 40 ఔన్సుల నీటిలో 6 ఔన్సులకు తక్కువగానే నారింజరసము కలిపిరి.

గాంధి విడుదల ముఖ్యవిషయం

(*)

ఐకమత్యం అవసరమని మున్షిగారి ఉద్బోధ

బొంబాయి మార్చి 7 —

బొంబాయి రూజీవెల్ త్రియగు ఎమ్. మున్షిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు —

మహాత్ముడు భారతదేశమునకు ఎంతో తన ఉద్యమము కొనసాగించు అవకాశముగూడ మహాత్మునికి కలిగెను ప్రపంచము యొక్క హృదయభారము తొలగినది. ఆహాంసలో మహాత్మునికున్న అచలవిశ్వాసమె తమాత్రము తగ్గలేదని ఆయనను కలిసిన మాబాడిన మాకు స్పష్టమైనది 1942 సం॥ సెప్టెంబరు 27 తేదీన మహాత్ముడు రాజప్రతినిధికి వ్రాసిన లేఖలో గూడ ఈ విషయము స్పష్టము చేయబడినది

అల్లరులు ఆగవలెను

గాంధిజి ఉపవాసమువల్ల నూతన పరిస్థితులేర్పడినవి అల్లరులు విరమించి మైమహాత్ముని భావములు చాలమంది నాయకులకు తెలిసియుండుటచే, అల్లరులు ఆగిపోవునని ఆశింపదగియున్నది.

నాయకుల బాధ్యత

ముందు జరుగవలసినదేమి? అను ప్రశ్న యిప్పుడుదయించుచున్నది. ఏదియు వీలుకానట్లు కనబడుటచే, ఏమియు చేయకుండుట అవివేకము. ఏమియు చేయకుండ నూరకుండుచో దేశప్రజలు నిరాశజెందుదురు. కనుక ప్రజలకు నిరాశకలుగకుండచేయు బాధ్యత నాయకులపై నున్నది.

గాంధిని విడుదలచేయింపవలసియున్నది అరణ్యములోనికి నెట్టివేయబడిన కాంగ్రెసును మరల దేశములోనికి తీసికొనిరావలెను. భిన్నకంఠములతో మాట్లాడుచున్న వారినందరిని ఏకముచేయవలసియున్నది. అవసరమునచో భారతదేశము అమెరికా, చీనా, రష్యా మున్నగు దేశములతో అనుకూల సంబంధము లేర్పరచుకొనవలెను. యుద్ధము విషయమై మాత్రమే గాక యుద్ధానంతర మేర్పడగల స్వతంత్రదేశముల ఫెడరేషను విషయమై గూడ భారతదేశముయొక్క దృక్పథముగా మారవలెను. పరిణామ సంధి కుదిరి తిరిగి ప్రపంచములో శాంతి యేర్పడుటకు పూర్వము దేశము అనేక ఉపద్రవముల నెదుర్కొనవలసియుండును. కనుక ఈలోపుగా ప్రస్తుత సమస్యలను యథాతథముగా విచారించి, పరిష్కరించుటకు నిరంతర ప్రయత్నము లవసరము.

చెరసాలలలో లేని నాయకులు తమ బాధ్యతలను నిర్వర్తింపవచ్చో, దేశమునకై యనేక కష్టముల పడుచున్నవారికి మాత్రమే గాక, దేశమునకే వారు ద్రోహము చేసినవారగుదురు. యుద్ధానంతర మేర్పడు ప్రపంచ సమాఖ్యలో స్వాతంత్ర్య ప్రతిపత్తి ననుభవించుట దేశముయొక్క ఆశయము. ఈ ఆశయమునకై మనమందరము సర్వప్రయత్నములు గావింపవలసి యున్నది.

(అ. ప్రె.)

భవిష్యత్ కార్యవిధానం

బొంబాయిలో 10 వ తేదిన నాయకుల సభ

ఢిల్లీ మార్చి 7 —

సర్ తేజబహదూరు సప్రూగారి అధ్యక్షతన జరిగిన భారతనాయకుల సభ కన్వీనరుగా లక్నోకు చెందిన శ్రీ యస్. మున్షిగారు ఆంధ్రస్థాయి సంఘ సభ్యులకు ద్వారకీయులకు తంతివార్తలను పంపిరి.

బొంబాయిలో డాక్టరు యమ్. జయకరుగారి భవనములో యీనెల 9 తేదీ మధ్యాహ్నము 2 గంటలకుయేపట్ట మనకును చేరగల భారతనాయకుల యిష్టాగోష్ఠి సభ మరల జరుగును ఢిల్లీలో జరిగిన సభలో చేయబడిన తీర్మానములకు అనుసరించి ముందు జరుగవలసిన పనిని గురించి యీ సభలో చర్చింపబడును.

మున్షిగారు స్థాయిసంఘసభ్యులకు తూర్పు తంతివార్తలను పంపిరి గాని ఢిల్లీ సభకు వచ్చిన నాయకులకందరికిని తంతివార్తలను పంపలేదు సర్ తేజబహదూరు సప్రూ, సి. రాజగోపాలాచారి, అల్లాబక్స్, ఎస్. ఎస్. ఘటర్జీ, శ్రీమతి సరళాదేవి చౌదరాని, డాక్టరు అమరపు, బి. టి. రణదివే, డాక్టర్ ఎస్. ముఖర్జీ, డాక్టరు బి. ఎస్. మూంజే, రాజామహేశ్వర దయాళునేటు, భూలాభాయిదేశాయి, డాక్టరు పి. సుబ్బరాయను, జె. ఆర్. డి. తాతా, సర్ అర్దేశరుదళాలు, జి. ఎల్. మెహతా, కిరణ్ శంకరరాయి, డాక్టరు ఎం. ఆర్. జయకరు, ప్రొఫెసరు హుమాయూను కబీరు, సర్ జగదీశప్రసాదు గార్లును భారత శాసనసంఘముల సభ్యులలో సర్దారు శాంతాసింగు, ఎం. ఎస్, జోషీ, సర్ అబ్దుల్ హాలీంఘజనవీ, పండిత హృదయ్. ఎన్. కుంజ్రు గార్లును స్థాయిసంఘములో సభ్యులుగా వున్నారు. వీరికందరికిని మున్షీ గారు తంతివార్తలను పరిపిర్.

ప్రసాదుగారు బొంబయి వెళ్లుట

జగదీశ ప్రసాదుగారు మురాదబాద నుండి నిన్న ఉదయమున ఢిల్లీ వచ్చిరి. వీరు వెంటనే ఢిల్లీనుండి బొంబాయికి బయలుదేరిరి. ఈనెల 9 వ తేదీన బొంబాయిలో యిష్టాగోష్ఠి సంభాషణలు ప్రారంభమగునని ప్రసాదుగారు కూడా చెప్పిరి.

యీనెల 4 వ తేదీని సప్రూ, జయకరు, అనే, రాజగోపాలాచారిగార్లు మొదలైనవారితో మున్షీ గారు మాట్లాడిరి. ఈనెల 9 వ తేదీని బొంబాయిలో యిష్టాగోష్ఠి సభ నుజరుపునట్లు వీరందరును కలసి నిశ్చయించిరి. ఈ సభకు విలేఖరులను రానియ్యరు.

సి. ఆర్. గారి బొంబాయి ప్రయాణం

సి. రాజగోపాలాచారిగారి సోదరునకు మదరాసులో ఇపుడు చాలా జబ్బుగావున్నది. అందువల్ల సి. ఆర్. గారు 9 వ తేదీని మదరాసునుండి బొంబాయికి బయలుదేరుతారు. సి. ఆర్. గారు వారమురోజుల వరకును బొంబాయిలోనే వుండవలెను.

(2 వ పేజీ చూడుడు)

కలకత్తాలో లోకచుక్క

కలకత్తా, మార్చి 7:—

కలకత్తాలో వెయింటునేవియర కళాశాలలోని నక్షత్రశాలవారు నే డిటుల ప్రకటించిరి.

"గ్రేటుబేరు అనే నక్షత్రసముదాయములో లోకచుక్క కనబడెనని నిన్న తెలుపబడిన విషయము నిజమే. ఇది అందరికిని మామూలుకనులతో చూస్తేకూడా కనపడ్డది. గమ్మా అనే నక్షత్రమువద్దనుండి యీ లోకచుక్క జెటా అనే నక్షత్రమున్నపునకు జరుగుచున్నది. ఈ రెండు నక్షత్రములకును మధ్యనున్నదూరములో మూడవవంతును గత రెండువారములలోను యీ లోకచుక్క దాటగలిగినది. ఇపుడు దీని ప్రకాశము తగ్గిపోవుచున్నది. ఇది త్వరలోనే పూర్తిగా అదృశ్యమగును."

(అ. ప్రె.)

ఉష్ణప్రదేశములకు తగిన "హెచ్. ఎం. వి." రేడియో

మాడల్ 6212 A. (ఏ. సి. కరెంటుకు)

అన్నిప్రసారములను విన వీలగు 6 వాల్వుల 'స్ప్రెడ్ బ్యాండ్' రిసీవరు

- దక్షిణ అమెరికా ఆర్జెంటైనాలోని మా ఫ్యాక్టరీలో హిందూదేశపరిస్థితులకు నిర్మింపబడినది.
- 13, 16, 19, 25, 31, మీటర్లలో సమగ్రమయిన "స్ప్రెడ్ బ్యాండ్" ట్యూనింగ్ ఏర్పాటు కలది.
- సరిగా స్టేషనును యేర్చికొనుటకై "మ్యాజిక్ ఐ" సాధనము
- ఉపయోగింపబడే కరెంటు: 100 - 250 వోల్టులు 50 - 100 సైకిల్స్ ఏ. సి.

వెల రూ. 495/-

"హెచ్. ఎం. వి" రేడియో వ్యాపారం యొద్ద చూడనగును.

ది గ్రామఫోన్ కంపెనీ లిమిటెడ్, మదరాసు.

"హిస్ మాస్టర్స్ వాయిస్" రేడియో

గ్రిమాల్ట్స్ సిరప్

బిడ్డలకు యువకులకు

దగ్గులు-రొమ్ముపడిశం-రొంప-శైత్యం-నయంచేస్తుంది. క్షయవ్యాధినుంచి కాపాడుతుంది.

DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & Co. LTD.

CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW



నోటీసులు

చిత్తూరు డి॥ ముం॥ కోర్టులో
E. P. No. 709 of 1942
O. S. No. 234 of 1941
వాది:—లోకయ్యనాయుడు.
ప్రతివాది:-సర్వప్పనాయుడు.

అమ్మమాన సొత్తుల విక్రయమునకు

గాను వాది మనవిచేసుకొని యున్నందున సదరు విక్రయపత్రమున మరతులను నిర్ణయించుటకు గాను 17-3-43 తేదీకి కరుర్చబడి యున్నదని తెలుపనైనది.

చిత్తూరు 5-3-43 } కె. రామనాథఅయ్య, వాది వకీలు.

చిత్తూరు జిల్లా జడ్జికోర్టులో
O. P. No 5 of 1943
మనువుదారు:—కుందల శిద్దారెడ్డి.
రెస్పాండెంటు:—బాలశిద్దివగైరాలు.

పై నెంబరులో మనువుదారు మైనరు ముల్లకు అనే సిద్దమ్మ సొత్తులకును సిద్దమ్మకున్న గార్డియనుగా తనను నియమించవలెనని మనవు దాఖలుచేసినందున సదరు మనువు 22-3-43 తేదీకి వాయిదావేయబడియున్నదని యిందు మనుష్యులుగా తెలియచేయడమైనది.

చిత్తూరు 5-3-43 } ఇ. చంగల్రావు, మనువుదారు అడ్వొకేటు.

టెండరు నోటీసులు

మద్రాసు కార్పొరేషను

చింతాద్రిపేట, మధ్యాహ్నం

భోజన కేంద్రమునకు, శిరుమాణి ఉప్పుడు బియ్యం, యితర సామగ్రులను సరఫరా చేయుటకు, ది 1943 మార్చి 15.వ తేదీ సోమవారం సాయంత్రం గం. 3 లవరకు మద్రాసు కార్పొరేషను కమిషనరుగారిచే ఈ దిసువ నిర్ణయించిన రీతిగా టెండర్లు తీసుకొనబడును.

1. శిరుమాణి ఉప్పుడుబియ్యం సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు.
(ఎ) ది 1-4-1943 తేదీ లగాయతు 6 మాసములవరకు.
(బి) ది 1-4-1943 తేదీ లగాయతు ఒక సంవత్సరము వరకు.

2. యితర సామగ్రి సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు.
(ఎ) ది 1-4-1943 వ తేదీ లగాయతు 6 మాసములవరకు.
(బి) ది 1-4-1943 తేదీ లగాయతు ఒక సంవత్సరము వరకు.

టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు వగైరాలు, మద్రాసు కార్పొరేషను ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారి వద్ద సెట్టు ఒకటింటికి రు. 3 లు చొ॥ చెల్లించి తీసుకొనవచ్చును. అట్టి ఫారములలో నోటీసులోని షరతులకు అనుకూలముగా నున్న టెండర్లు మాత్రమే అంగీకరించబడును.

రిప్పన్ బిల్డింగులు, మద్రాసు 5-3-43 } బి. పుల్లారెడ్డి, కమిషనరు.

ఈ క్రింద వివరించిన పనులకు

టెండర్లు పిలవడమైనది. టెండర్లు సీలుచేసి 24-3-43 తారీఖు సాయింత్రము 5 గంటల లోగా కడప డిస్ట్రిక్టు బోర్డు ఇంజనీయరు వారికి చేరునట్లు పంపుకొనవలెను. ఈ పనులకు సంబంధించిన ప్లానులు వగైరా యితర వివరములు తెలుసుకొన గోరువారు డిస్ట్రిక్టుబోర్డు యింజనీయరు వారి ఆఫీసులో ఆఫీసు జరుగు కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు నమోనా ఫారములు పన ఒకటికి రు. 2-0-0 కట్టిన యడల యివ్వబడును.

1. పెన్నారు నదికి, సిద్ధవట్టము దగ్గిర కాన్వేపని రు. 98,500.
2. ముద్దనూరు - జమ్మలమడుగు రోడ్డు 10/4-11/2 లో, పెన్నారు నదికి కాన్వేపని రు. 52,300.
3. కోడూరు - బిల్వేలి రోడ్డు 0/3 లో సుంజన నదికి కాన్వేపని రు. 12,750.

కడప, 4-3-43. } హెచ్. ఆర్. శాయోజిరావు, డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరు.

కుష్టు, బొల్లి వగైరా

మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు ధన్యతంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.



ఆయుర్వేదసముదాయం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ఫాల్గుణ శు॥తృతీయ
1943 సం॥మార్చి 9 మంగళవారము
తృ॥మం ప 13-17 తే ప 11-45 వర్జ్యం లేదు
శు॥ ద్వితీయ మార్చి 10 బుధవారము
సు॥బు ప 12-51 అశ్వ ప 11-57 వ ఉ 7-51 మె 9-28 కు వరా 9-51 మె 11-28

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ఫాల్గున శు॥ ద్వితీయ
సోమవారము

చలామణి - కంట్రోలు

సర్ జెరిమీ రెయిస్మన్‌గారు గత మాసాంత్యమున కేంద్రశాసన సభలో ఆయవ్యయపట్టికను ప్రవేశపెట్టుచు గావించిన ప్రసంగమునందు ప్రభుత్వము వారిపు డనుసరించుచున్న చలామణి విధానము నిర్దుష్టమైన దని నిరూపించుట కెంతయో ప్రయత్నించెను. ధరలు విపరీతముగ పెరిగిపోవుటచే ప్రజలు పడుచున్న కష్టముల గాంచుచున్న వారి కీవైఖరి చాల విస్మయము గల్గించెను. కాని అతడు మొన్న స్టేటు కౌన్సిలునందు సభ్యుల విమర్శలకు సమాధానమొసగుచు, "దేశమునం దిపుడు వ్యాప్తియం దున్న చలామణి హెచ్చుటవలన, అనర్థము గలుగుటలేదని నా యుద్దేశము గా" దని దెలుపుటచే వెనుకటి ప్రసంగముచే గల్గిన అపోహలు కొంతవరకు తొలగవచ్చును. అంతియగాక ఆర్థిక సభ్యుడీయనర్థముల నంగీకరించుట వలన ఈ సమస్యలను సరిగ అర్థమొనర్చుకొని, సరియగు నివారణోపాయముల నన్వేషింపవలసిన బాధ్యత యేర్పడుచున్నది.

ఆర్థికసభ్యుడీ సందర్భమున, చలామణి హెచ్చుటచే ప్రజలవద్ద నిపు డిదివరకు కంటె ఎక్కువ 'కొనుగోలు శక్తి' గలదని భావించి, దానిని తొలగించు మార్గముల గురించి, నిరంతరము ప్రభుత్వమువారాలోచించుచునే యుండిరనియు సుడివెను. దీనిని జూడ, కొన్నితరగతుల ప్రజల ఆదాయము అధిక మగుటచే, వారి కొనుగోలు శక్తి యధికమైన దని భావించుచున్నటు లున్నది. కాని వీరి ఆదాయముకంటె గూడ ఇపుడు వీరు కొనవలసిన పదార్థముల ధరలు విపరీతముగ పెరిగినవి. సంగ్రామారంభముతో పోల్చినయెడల, నీదేశమున వస్తువుల ధరలు 100 నుండి 220 వరకు పెరిగెనని లెక్కలు దెలుపుచున్నవి. కాని ప్రజల ఆదాయముమాత్ర మింత హెచ్చలేదు. అందుచే, నిజముగ ప్రజలయందధికసంఖ్యాకుల కొనుగోలుశక్తి తగ్గెనేగాని హెచ్చలేదు. కనుక, కొత్త పన్నులవలన గాని, ఋణములవలన గాని ప్రజల వద్ద నుండిధనము నాకర్షించుట కెక్కువ యవకాశము గల దని భావించుట పొరబాటు.

ప్రభుత్వమువారు, ధరలకు పరిమితుల నేర్పరచి విపరీతముగ పెరుగకుండ జేసినచో, ఆర్థికసభ్యుడు భావించినట్లు ప్రజలవద్ద కొంత డబ్బు నిలచుట కవకాశ ముండెడిది. కాని, ధరల 'కంట్రోలు' చేయుటకు ప్రభుత్వమువారింతవరకనుసరించిన పద్ధతు లన్నియు నిష్ఫలమయినవని ఆర్థికసభ్యుడే అంగీకరించెను. ధరల నిర్ణయము సరిగ అమలు జరుగవలెననియెడల, సప్లయిలను సేకరించుటకు గూడ ప్రభుత్వము శక్తివంతమై యుండవలెను. ఆర్థికసభ్యుని ప్రసంగమునం దిపు డట్టి సమగ్ర మగు ధరల కంట్రోలు నమలు జరుపు సూచన లెవ్వియు గనుపింపవు సరిగదా, కేవలము అధికారవర్గముచే నిర్వహింపబడుచున్న ప్రస్తుత ప్రభుత్వయంత్ర మట్టి కార్యభారమును వహింపజాలదనికూడ అతడు స్పష్టపరిచెను. "ఈ పని సంతను నిర్వహింపవలె ననినచో నియంతల కుండు సర్వాధికారములును, వారి కుండు పరిపాలనాయంత్రమును కావలసియుండు న"ని సర్ జెరిమీ గారు నుడివిరి. నియంతృత్వములపై సర్ జెరిమీగారి కిట్టి వ్యామోహము అధికమగుచుండుట విచిత్రము. కాని భారతప్రభుత్వ మిపు డు చలాయించుచున్న అధికారముల కంతము లేదు. తమచర్యలకు వారు ప్రజలకు జవాబుదారీ వహింపవలసిన అవసరమే మాత్రమును లేదు. డిఫెన్సు శాసనముక్రింద అధికారవర్గమునకు అపార మగు అధికారములు సంక్రమింపజేయబడినవి. అవి చాలనిచో తలచినంతనే, గవర్నరుజనరలు ఎట్టి ఆర్డినెన్సునైన గావించి అమలుజరుపవచ్చును. నియంతలుగూడ ఈ యధికారములగాంచి, ఈర్ష్య జెందుచో ఆశ్చర్య ముండదు. అట్టిచో, సర్ రెయిస్మన్‌గారి రింకను "అధికారములు లేవ"ని, ఆరోపించుట కంటె హాస్యాస్పద ముండదు. నియంతృత్వముల నిరసించెడు, ఆంగ్లదేశమునందును, అమెరికాయందును గూడ, ప్రజాప్రభుత్వములు ప్రజాబాహుళ్యపు హృదయపూర్వక సహకారముతో నీ ధరల కంట్రోలును, సులభముగ నమలు జరుపుకొనుచున్నవి. భారతప్రభుత్వ మీ కంట్రోలును అమలు జరుపజాలకపోవుటకు ఈ దేశమున ప్రజాప్రభుత్వము లేకపోవుటయే కారణముగాని, తగినన్ని అధికారములు లేకపోవుట గాదని చెప్పుట కింతకంటె నిదర్శన మక్కరలేదు. ధరల కంట్రోలు జేయుటకే శక్తివంతముగాని అధికారవర్గమునకు, ప్రజలయందు సంగ్రామోత్సాహమును వ్యాపింపజేయగల్గు టెంత దుస్సాధ్యమో వేరుగ చెప్పనక్కరలేదు. సర్ జెరిమీగారి ప్రసంగమువలన, నిజ మగు సంగ్రామ పరిస్థితుల నెదుర్కొనుటకు భారతప్రభుత్వ యంత్రపు దౌర్బల్యమును అశక్తతను, స్పష్టముగ వెల్లడించిరి. బ్రిటిషుప్రభుత్వ మిపుడైన తన వైఖరిని మార్చుకొని, ఈ దేశమున వెంటనే జాతీయప్రభుత్వమును నెలకొల్పవలసిన అవసరమును గుర్తించునా?

ఫెడరల్ కోర్టు:

మద్రాసు అమ్మకాల పన్నుచట్టము కేసులో తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 7:—

మద్రాసు అమ్మకాలపన్ను చట్టములోని పారిశ్రామిక వస్తువుల మొదటి అమ్మకాల సందర్భంలో మద్రాసు ప్రభుత్వంపై భారతప్రభుత్వం తెచ్చిన దావాను ఖర్చులతో సహా ఫెడరల్ కోర్టువారు కొట్టేశారు.

మొదటి అమ్మకాలపై పన్ను విధించటానికి మద్రాసు ప్రభుత్వానికి అధికారం లేదనీ అధికారం భారత ప్రభుత్వం చేతుల్లోనే వున్నదని భారతప్రభుత్వంతరఫువాదం మొదటి అమ్మకాల సందర్భంలో భారతప్రభుత్వంవారికి అధికారంలేదని ఫెడరల్ కోర్టువారిచ్చిన తీర్పుపై ప్రీవీ కౌన్సిలుకు అప్పీలు చేసుకొనుటకు ఈ దావా తేబడినదనీ, ప్రీవీ కౌన్సిలుకు అప్పీలుకు ఫెడరల్ కోర్టువారి ప్రత్యేక అనుమతి కావలసియుండెను గాన సదరు దావా తేవడమైనదని సర్ ఎల్. బి. మిత్తా (ఇండియా అడ్వొకేటు జనరల్) గారు వాదించిరి.

ప్రీవీకౌన్సిలుకు అప్పీలుచేయు అధికారం లేదని మద్రాసు అడ్వొకేటు జనరల్ తెలిపిరి. బెంగాల్ అడ్వొకేటు జనరల్‌తో కోర్కం అనవసరమని ఊరుకొనెను. ప్రస్తుత నిర్ణయాలపై ప్రీవీకౌన్సిలుకు భారతప్రభుత్వం అప్పీలు చేయుదురని తెలియచున్నది.

ట్యునీసియా యుద్ధం:

పెద్దయుద్ధము ప్రారంభం

అష్టమ బ్రిటిషు సైన్యమువై జర్మను విజృంభణప్రయత్నము

లండను, మార్చి 7:—

దక్షిణట్యూనీసియాలో మారెత్ కోటలకు తూర్పునగల అష్టమ బ్రిటిషుసైన్యముపై కోటల పంక్తినుండి వెలువడిన రామెల్ గారి జర్మనుసేన రెండుసార్లు పెద్దయెత్తున దాడులు గావించెను.

జర్మను అపజయము

రెండుసార్లును జర్మనులే విశేషనష్టమునకు లోనై వెనుకకుతగ్గిరి. అష్టమసైన్యమును భేదించు ఉద్దేశ్యము ఎంతమాత్రమును సఫలముకాలేదు. మిత్రమండలి ప్రకటన ఈ యుద్ధమునకు సంబంధించిన వివరములను బయటపెట్టనప్పటికిని, జర్మను అపజయము చాలా తీవ్రమైనదని చెప్పవచ్చును. మొట్టమొదటి దాడి నిన్న తెల్లవారుచుండగా ప్రారంభమయ్యెను. మట్మాటా కొండలలో లౌకెన్‌హూటాఫ్ కోటలనుండి రామెల్ గారు గొప్ప టాంకుసమూహమును కాల్బలమును బ్రిటిషుసైన్యముపై నడిపించిరి. దానిని, ఆ తర్వాత మరల తటస్థమైన శత్రుదాడిని బ్రిటిషువారు స్థయిర్యముతో నిలువరించినట్లు మిత్రమండలి ప్రకటనలో కలదు. శత్రునష్ట మత్యధికము. బ్రిటిషు నష్టము అత్యల్పము.

పెద్దయుద్ధము మొదలు పెట్టినది

మిత్రమండలివారు ఆల్జియర్సు రేడియో ద్వారా యిట్లెరిగించిరి:—

"జర్మనుసేనాని రామెలుగారు పెద్దయెత్తున అష్టమ బ్రిటిషుసైన్యమును ఓడించుటకు గాను కడసారి గొప్ప ప్రయత్నము ప్రారంభించి రనుటలో సందేహము లేదు. మొదటి రెండుసార్లు ఓటమికిలోనైనను ఇంకను యుద్ధము సాగించుచునే యున్నారు. ట్యూనీసియాలోని శత్రుసేన ఈ దెబ్బతో శీఘ్రముగా నాశనము కావలెను. లేదా క్రమముగా నాశనమగుట తప్పదు. ట్యూనీసియా యుద్ధముతో ఆఫ్రికాఖండము శత్రురహితము కాగలదు. మారెత్ కోటలపై బ్రిటిషు విమానములు దాడి గావించుచున్నవి."

ప్రథమ బ్రిటిషుసైన్యముతో పోరు

దక్షిణ ట్యూనీసియాలో మారెత్ కోటలకు పడమరను, ట్యూనీసియా మధ్యభాగములోను ఉత్తరభాగములోను అమెరికనుల సహాయముతో ప్రథమ బ్రిటిషుసైన్యము వాడ్ అక్మింగారి క్రింద జర్మనుసేనతో పోరుచున్నది. మారెత్ కోటలకు పడమర ఇటీవల శత్రువశమైన జఫ్నాను సమీపించెను. జఫ్నాకు ఇప్పుడు రెండుమైళ్ల దూరములో నున్నది.

పిచానునుండి అమెరికను తిరోగమనం

ట్యూనీసియా మధ్యభాగమున శుక్రవారమునాడు పిచానును ఆక్రమించిన అమెరికనుసేన అచ్చటినుండి తిరిగి పడమరగా వెనుకకు తగ్గెను. ఇందుకు కారణము జర్మను విజృంభణము కాదని మిత్రమండలి ప్రకటన తెలుపుచున్నది.

ఉత్తర ట్యూనీసియాలో శత్రుసంరంభము బాగా తగ్గిపోయెను.

మిత్ర విమానదాడుల ఫలితం

మిత్రవిమానముల దాడికివెఱచి ఇప్పుడు సిసిలీనుండి ట్యూనిసియాకు జర్మను సప్లయిలు నాపలమీదుగా కాక జలాంతర్గాములలో నచ్చుచున్నవి.

102 జపాను విమానాల నష్టం

బిస్మార్కు సముద్ర పోరాట ఫలితం

లండను, మార్చి 7:—

నైరుతి ఫెసిఫికులో మిత్రదేశాల యుద్ధకార్యాలయ ప్రకటన యిట్లు దెలుపుచున్నది నిన్న ముగిసిన బిస్మార్కు సముద్ర పోరాటంలో షుమారు 136 మిత్ర విమానాలు 150 శత్రు విమానాలు పాల్గొనెను. 102 శత్రు విమానాలు నష్టపరుపబడెను. మన విమానాలు 226 టన్నుల బాంబులు పడవేసెను. 8 బాంబులు నూటిగా తగులుట కానవచ్చెను. 63 బాంబులు లక్ష్యాలకు సమీపములో పడెను. ఒక పెద్దబాంబరు విమానము 3 పోరాట విమానాలు మాత్రమే మనకు నష్టమయ్యెను. అచ్చటప్పటికిమ విమానాలన్నీ భద్రముగా స్థావరములు చేరుకొనెను. 12 జపానీయ రవాణా నావలతో 3 క్రూయిజర్లు 7 డిస్ట్రాయర్లు తోడుగానుండెను. ఈ పోరాటంలో అన్నీ మునిగిపోయెను. వాటిలో సుమారు 15 వేల సైనికులుకూడా యుండిరి.

ఒక మిత్ర బాంబరువిమానం మిస్లెస్టరు విమానాశ్రయాన్ని బాంబుచేసెను.

రష్యాయుద్ధం:

ఘటస్కు-ఆక్రమణ ఫలితం

ఉత్తరరష్యాలో జర్మనుల ఆశలు భగ్నమైనవి

మాస్కో, మార్చి 7:—

మాస్కో రంగంలో రెజెవు పట్టుపడిన కొలదిరోజులలోనే ఘటస్కు రమ్యసేనకు పట్టుపడుట గొప్ప విశేషము. ఘటస్కునుండి వ్యాస్మాపై ఉత్తరమునుండియు తూర్పునుండియు సోవియటుసేన నెట్టుకొని వచ్చుచున్నది. రెజెవు - వ్యాస్మా ప్రదేశమింత త్వరగా తన చేతులలోనుండి జారిపోవునని శత్రువు కలలోనైనను అనుకొనలేదు. ఘటస్కులోని శత్రుసేన ఇంత శీఘ్రముగా లొంగిపోవుటచూడగా ఉత్తర రష్యాలో శత్రువుకు ఆశాభంగము సంప్రాప్తమైనదని చెప్పవచ్చును. ఉత్తర రష్యాలో జర్మనులను తరిమివేయు సోవియటు సంకల్ప మవిమోఘముగా కొనసాగుచున్నది.

ఘటస్కు పతనమును గూర్చి జర్మను ప్రకటనలో కూడ కలదు. ఈ పట్టణమును తూర్పు నైపునుండి ప్రవేశించు రష్యనుసేనపై జర్మనులుకురిపించిన ఫిరంగి గుండ్ల పరంపరలు ఎట్టివారినైన రిచ్చపరచునట్లుండెను. రష్యను లిందుకు ఉపాయమాలోచించి వాయవ్య దిశనుండి ఇదేసమయమున పట్టణము నటకాయించిరి. అచ్చటికి కొన్ని జర్మను ఫిరంగులు పోవలసివచ్చెను. ఒకచోటనున్న శత్రుబల మీ విధముగా నాలుగుమూలలకు పంచవలసివచ్చుట వల్ల రష్యనులు తమకిష్టమువచ్చినచోట యావచ్ఛక్తిని ఉపయోగించి పట్టణములో జొరబడుట కవకాశ మేర్పడెను.

ఘటస్కుకు పడమరను వాయవ్యమునను 74 పల్లెలు బస్తీలు స్వాధీనమైనట్లు సోవియటు ప్రకటనలో కలదు.

ఒలెనినో - షేస్టోలినో ప్రదేశమునకు దక్షిణమున కొన్ని స్థలములను జర్మనులు ఖాళీచేసిరి.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడురంగమున ఇల్మెన్ సరోవర తీరమున, మంచుగడ్డలు దాటి సోవియటు సేన తమస్థావరములలో ముఖ్యమునదానిపై దాడి చేడలినట్లు జర్మను రేడియో ప్రకటనలో కలదు.

జర్మను విమానసమ్మం

మార్చి 7 తేదీతో ఆఖరైన వారంలో 129 జర్మను విమానాలు నాశనమయ్యెను. సోవియటు నష్టం 76 విమానములు మాత్రమే.

రష్యాలో 180 జర్మను డివిజనులు

మాస్కో, మార్చి 7:—

రష్యాలో ఇంకను 180 జర్మను డివిజనులు కలవని రష్యనులు లెక్కవేసిరి. ఇవికాక జర్మను పక్షమున పోరుచున్న యితర శత్రుసేనలు వేరే వున్నవి.

గాంధి అహింసాసిద్ధాంతం

ప్రపంచమంతా వ్యాపించునని దేశభక్తుని అభిప్రాయం

గుంటూరు, మార్చి 8:—

దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు గారి ఆరోగ్యము బాగుగానున్నది. రక్తపు పోటు తగ్గినది. బలహీనము నశించినది. కులాసాగా నున్నారు.

గాంధీజీ, యీ ఉపవాసదీక్షనుండి బయటపడినందుకు సంతసించుచు, మహాత్మా గాంధీగారు గొప్పవ్యక్తియనియు, ప్రపంచ మానవకోటికి నూతన సందేశమును తెల్పుటకై పరమేశ్వరునిచే పంపబడ్డారనియు, యీ అహింసాసిద్ధాంతము ఆయనద్వారా ప్రపంచములో అన్నిప్రదేశములకు ప్రాకి, ఈ తత్వమే మానవకల్యాణమునకు బునాదిరాయితంటిది కాగలదనియు మా విలేఖరితో చెప్పిరి.

ఆంధ్రదేశంలో ప్రార్థనలు

ఉపవాసదీక్ష సాంతంగా ముగిసినందులకు ప్రార్థనలు పూజలు అన్నదానం జరిగినట్లు రాజమహేంద్రవరము హిందూపూరు, తాడిపత్రి, గూడూరు, కర్నూలు, బాపట్ల, సంటూరు వాసపల్లి పీరారెడ్డి పల్లి మున్నగు ప్రాంతాలనుండి మా విలేఖరులు వ్రాయుచున్నారు. (స్వ. వి.)

ఒకవెద్ద శత్రుస్థిమరుకు బాంబు దెబ్బ

లండను, మార్చి 8:—

న్యూగినీ కోస్తాపు ఆవలగా ఒక 8 వేల టన్నుల జపానీయ నావ బాంబు చేయబడెననియు వార్టిన్‌లో ఒక జపానీయ విమానం కూల్చబడెననియు మిత్ర దేశాల యుద్ధ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది.

భారత అసెంబ్లీ:

ఏ. లక్ష్మణస్వామి మొదలియారుగారికి అవమానం

అడ్జరనుమెంటు తీర్మానము అనుమతి నిరాకరణ

ఢిల్లీ, మార్చి 8:—

"మదరాసు విశ్వవిద్యాలయము పైసు ఛాన్సలరు డాక్టరు ఏ. లక్ష్మణస్వామి మొదలియారుగారి నిమిత్తము మదరాసు సెంట్రలు స్టేషనులో ట్రెయినులో రైల్వే అధికారులు రిజర్వుచేసిన స్థానములో కూర్చుండుటకు మొదల్యారుగారు ఆ కంపార్టుమెంటులోకి వెళ్లబోయినప్పుడు ఒక యూరోపియను ప్రయాణికుడు మొదల్యారుగారిని నిరోధించి అవమానించెను. ఈ దౌర్జన్యమువల్ల ఆ ట్రెయిను ఒక అరగంటదాకా బయలు దేరుటకు వీలు లేకపోయింది మొదల్యారు గారికిని యితర ప్రయాణీకులకున్ను చాలా యిబ్బంది కలిగినది గనుక దానిగురించి యీ సభలో అడ్జరనుమెంటు తీర్మానమును ఉపపాదించుటకు అనుమతి నియ్యవలెను" అని నేడు సభలో గోవింద దేశముఖుగారు అధ్యక్షుని కోరిరి.

"ఇటువంటి అడ్జరనుమెంటు తీర్మానములను సభ్యులు మిక్కిలితరుచుగా ఉపపాదిస్తున్నారు. మీరు తెలిపినటువంటి అకృత్యములవంటివి జరుగుచుండుట మిక్కిలి శోచనీయము. కాని యిట్టి ప్రతిని విషయమును గురించియును యీ సభలో యిట్టితీర్మానమును ఉపపాదించుట ఉచితముకాదు. గాన నే ననుమతి నియ్యజాలను అని అధ్యక్షుడనెను.

"ఈ విషయమునుగురించి నే నొక పత్రికలో చదివితిని గాని నాకు ప్రత్యేకముగా నెట్టి వార్తయును రాలేదు. ఆసీగారి అవమానవార్త వలెనే మొదల్యారుగారి అవమాన వార్తకూడా నిరాధారమైనదే కావచ్చును. ఇది నిజమేయైనచో ఆ యూరోపియను ప్రముఖునిమీద రైల్వే అధికారులు చర్య జరుప లేదనుట కెట్టి ఆధారమును లేదు. అని వారు ట్రాన్సుపోర్టు సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు రనిరి. (అ. ప్రె.)

మద్రాసులో ప్రార్థనలు

మదరాసు, మార్చి 8:—

మహాత్మాగాంధిగారి నిరాహారదీక్ష జయప్రదంగా ముగిసినందుకు నిన్న సాయంత్రం మైలాపూరు కపాలేశ్వరరు దేవాలయములో ప్రార్థనలు, అర్చనలు జరుపబడెను. శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీ బులుసు సాంబమూర్తి, డా॥ సుబ్బరాయన్ గార్లు యింకా కొందరు పాల్గొనిరి.

నిన్న సాయంత్రం వై. ఎం. సి. ఏ. 'శాంతి ఆశ్రమము'లో 4½ గంటలకు గాంధీజీ దీక్ష ముగిసిన సందర్భమున ప్రార్థనలు జరుపబడెను. శ్రీ సి. రాజగోపాలాచారిగారు పాల్గొనిరి.

మద్రాసు చర్చిలో ప్రార్థన

ఆదివారం ఉదయం జియన్ చర్చిలో మద్రాసు బిషప్ ప్రార్థన జరిపాడు.

మైలాపూరు స్త్రీలక్లబ్బువారు నిన్న సాయంత్రం సభ జరిపి ప్రార్థనలు జరిపిరి. శ్రీమతి రాధాబాయి, అంబుజమ్మాళ్ మున్నగువారలు పాల్గొనిరి.

నగరమునందు వివిధప్రాంతముల విద్యార్థులు ప్రార్థనలు జరిపిరి.

గుంటూరులో ప్రార్థన సభ నిషేధం

గుంటూరు, మార్చి 8:—

మహాత్ముడు జయప్రదంగా దీక్షముగించి నాడనే ప్రార్థనసభ జరపటానికి పట్టణ యువకసంఘంవారు వర్తకసంఘంవారు సభ జరుప సంకల్పించగా పోలీసు అధికారులు నిషేధపు టుత్తర్వును జారీచేశారు. సభ జరుగలేదు.

కార్పొరేషను సభ

మార్చి 16 వ తేది సాయంకాలము 5-15 గంటలకు చెన్నపురి కార్పొరేషను సభజరుగును. 1943 44 సం॥ బడ్జెటు అంచనాలను గురించి ఈ సభలో చర్చింపబడును.

ఫిలిప్సు సావర్కరు సంభాషణలు

బొంబాయి, మార్చి 7:—

అమెరికా అగ్రగణ్యుడు రూజువెల్టుగారి స్వంత ప్రతినిధి విలియం ఫిలిప్సుగారి రేవారములోపల బొంబాయిలో భారత హిందూ మహాసభ అగ్రగణ్యుడు, వి. డి. సావర్కరుగారితో మాట్లాడెదరని తెలిసినది.

సర్ అజీజులు హకుగారు

ఢిల్లీ, మార్చి 7:—

లండనులో యిండియా హైకమీషనరుగారు స్వంతపనులమీద రెండు నెలలు సెలవు పుచ్చుకొనిరి. వీరు త్వరలోనే ఇండియాకు వస్తారు. ఈ పనులు ముగియగానే తిరిగి లండను వెళతారు. (యు. ప్రె.)

అంట్లు విత్తనములు

మార్చి, ఏప్రిల్ మాసములకు ఇంగ్లీషు బంగాళాదుంపలు, ప్రూనులు 30 పౌండ్లు రు 4-8/- పోస్టేజి ఉచితం. డబ్బు తోడుతో పంపగలి. ది రాజుల్ సీడ్ కంపెనీ, అల్లమూరు, బెంగుళూరు.

కావలెను

ఎస్టేటు ప్యాకింగులో గొప్పరకం తేయాకును కొనగోరు టోకు వ్యాపారస్థులు కావలెను. చాలా పరకు సిద్ధముగా నున్నది. గరలు, శాంపిలుతో టోకు వ్యాపారస్థులకు మాత్రమే పంపబడును. THE BLUE HILLS TEA CO., Mettupalaiyam, Nilgiris.

వేలం నోటీసులు

కాకినాడ మ్యునిసిపాలిటీ యాజమాన్యములో నున్న "ములుకుట్ల మహాలక్ష్మమ్మ పబ్లిక్ వెల్‌ఫేర్ సెంటర్, కాకినాడ" తాలూకు ఎండోమెంటు భూములు స్వభాను సంవత్సరములగాయితు సర్వజిత్తు అఖరువరకు (1943-1947) సంవత్సరములు 5-కి సూనుబడి నిమిత్తము 19-3-43, ది 23-3-43, 24-3-43 సం॥ముల తేదీలలో మధ్యాహ్నము 3 గంటలకు కాకినాడ మ్యునిసిపల్ ఆఫీసువద్ద కమీషనరుగారిచే వేలము వేయబడును. కావలసిన ఇతర వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవలెను.

కె. రామకృష్ణయ్య చౌదరి, కమీషనరు.

ప్రకటన

నర్సరావుపేట మ్యునిసిపల్ సరిహద్దులలో యీ క్రింద నుదహరించిన వాని మీద ది 1-4-1943 మొదలు 31-3-1944 వరకు ఫీజు వసూలుచేసుకొను హక్కును నర్సరావుపేట మ్యునిసిపల్ ఆఫీసులో శ్రీ కమీషనరుగారి వలన ది 9-3-43 వ తేదీ ఉదయము గం. 9-30 ల మొదలు బహిరంగముగా వేలము కేయబడునని నిమిత్తమైన వారికి ప్రకటింపబడినది.

వేలము పరతులకు ది 17-2-1943 వ తేదీగల సుంటూరు జిల్లా గజెట్టును చూడుడు.

1. మ్యునిసిపలు కోర్టు స్టాండు.
2. మ్యునిసిపలు పూలగాయలమార్కెటు.
3. మ్యునిసిపలు బస్సుస్టాండు.
4. మ్యునిసిపలు స్లాటరు హౌసు.
5. గొడ్డులు, మేకలు వగైరా అమ్మే మార్కెటు.

(సం.) సి. హెచ్. విశ్వేశ్వరరావు, బి. ఎ. కమీషనరు.

నర్సరావుపేట మ్యునిసిపల్ ఆఫీసు 3-3-43.

పాపకులారా!

ఒక సన్యాసి మా బంధువులలో ఒకనికి దీర్ఘకాలం నుంచి వున్న ఉబ్బసమును ఒక్కమాటాడు ఔషధంతో కుదిర్చాడు: దానికి కృతజ్ఞతగా ఆ ఔషధాన్ని ఉచితంగా పంచిపెట్టుకున్నాను. కాబట్టి ఉబ్బసంతో బాధపడుచున్న వారు ఈ ఔషధాన్ని ఉచితంగా తెప్పించుకోవచ్చును. గిరాకీ హెచ్చుగా ఉండుటవలనను, మందు మూలిక దొరకటం కష్టంగా ఉండటంవలనను, కావలసిన వారు, శక్తివుంటే పోస్టు తదితర ఖర్చులకు రు. 1/- గాని తక్కువ గాని పంపుకొనుడు. అందువల్ల ఈ ధర్మకార్యానికి ఆటంకము లేకుండయుండును. అయితే మీ యిష్టమ్ అంటేనే డబ్బు పంపుడు. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు. స్త్రీల వ్యాధులకు కూడ సన్యాసిగారి మందులు సిద్ధముగా నున్నవి.

SHAMBHU NATH, Jaipur City.
శంభునాథ్, జయపూర్ సిటీ.

తిరుపతి చందాదార్లకు మనవి

తిరుపతి, తిరుమల, కేశినుంట, కాళహస్తి మరియు పరిసర ప్రదేశాలలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీమాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ కె. జనార్దనం నాయుడుగారి స్థానే 8-3-43 నుండి శ్రీ కె. శ్రీనివాసన్ గారిని మా న్యూస్ వెండరుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

(1-వ పేజి తరువాయి)

గనుక సింహళము యిండియను కాంగ్రెసు సంఘమువారి సభలో పాల్గొనుటకు సి. ఆర్. గారు సింహళమునకు వెళ్లజాలరు.

సభోద్దేశం - సి. ఆర్. అభిప్రాయం

"గాంధిమహాత్ముడు భారత నాయకుల సభ స్థాయిసంఘమువారితో కలసి ఆలోచించుటకు అనుమతి నియ్యవలెనని బొంబాయిసభవారు యిప్పుడు దొరతనమువారిని ముఖ్యముగా కోరుతారు. దొరతనమువారికిని కాంగ్రెసువారికిని సమాధానము కుదురుటకు గట్టి ప్రయత్నమును చేస్తారు." అని సి. ఆర్. గారు నిన్న మదరాసులో మా విలేఖరితో చెప్పిరి.

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్, నాట్ దీచిరోడు-మద్రాసు.
లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.

దక్షిణ యిండియాలో అన్ని ముఖ్య పట్టణములలోను బొంబాయిలో అన్ని ముఖ్య మైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొంది చందా వేయబడి యిన్యూ చేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (28-2-43) రు. 27,07,670
రిజర్వు ఫండు (28-2-43) రు. 27,71,400
మొత్తం రాబడులు రు. 6 కోట్లకు పైగా

అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు తాలూకా యే ఆఫీసుకైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తక్షణ పోగొట్టి నిత్య యౌవనమును బలమును కలుగజేయును

నిత్య యౌవనము

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

ఉచితము

నెలకు రు 775 లు గడించుకొనండి

మీరు నెలకు రు 775 లు సంపాదించుకోవాలంటే మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని తీసుకొనండి. 6 తులాల ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫాన్సీ గాజులు, ఒక జత చెవిపోగులు, త్రోత్తరకం ఉంగరాలు రెండు, కాంపెల్సుకు పంపబడును. ఉచితం: ఆభరణాలపూర్తి కాటలాగు, ఏజన్సీ మరతులు ఉచితం. (3.85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

మనవి

సుప్రసిద్ధమగు మా (1) జోసోజం ఈస్టు (2) ఆర్థిక రసాయనం (3) జోసోగనో పెరల్సు మన్నగు మా దివ్యౌషధములకు ఆర్డర్లను తీసుకొనుటకు మా ప్రతినిధులు మీ వద్దకు త్వరలో చాలా ఆలస్యముగ వచ్చుచుండుదు. గాన వారు వచ్చువరకు మీరు ఆర్డర్లను నేరుగా మాకే పంపగోరుచున్నాము.

జోసో కెమికల్సు, కాకినాడ.

ప్రశస్తమైనవి, నమ్మకమైనవి

ఆయుర్వేద
ఔషధములు
ఎచట
లభించును?

ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంగ్ల గ్రంథములలో మూలికలపేర్లు, తెనుగు పేరుతో ఉన్నవి. ఉత్పత్తిస్థానములు, రసనిర్యాణపాకములు, గుణగుణములు, గొప్పఔషధయోగములు నవినవైద్యకమతములనుసరించి గణములు ఆభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల పార్సలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

స్త్రీల కానందము, హాయి, ఆరోగ్యమునిచ్చు దివ్యౌషధము.

స్త్రీ సుధ, స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు

60 మాత్రలు రు 3—0—0 లు.

డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అరుదైన అరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్కమోతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి. ప్రతిచోట దొరకును. అహ్మదాంజన్ డిపో, 35 నరసింహరాజరోడ్డు, బెంగుళూరు సిటి.

రైతు లేనిది లోకం లేదు— పశువృద్ధి లేనిది రైతులేడు

గోవాడ పశుప్రదర్శనంలో ప్రసంగాలు

తెనాలి, మార్చి 5:—

తెనాలి తాలూకా గోవాడ గ్రామంలో మహాశివరాత్రి పుణ్యోత్సవము సందర్భంలో ఏడవ రైతు పశుప్రదర్శనము రావుసాహెబ్ శ్రీ పాణ్ణకా గోవిందరెడ్డి (స్పెషలాఫీసరు నెల్లూరిజిల్లాబోర్డు) గారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది.

ప్రదర్శనం ఏర్పాట్లు

జిల్లాలోని వివిధతాలూకాగ్రామాలనుండి బలిష్ఠములగు వృషభములు వివిధరకములగు వ్యవసాయవస్తువులును పోటీలలో పాల్గొనెను. ఆహ్వానసంఘంవారు చక్కని చలువపందిళ్లు ఏర్పాటుగావించిరి. ప్రభుత్వ వ్యవసాయ డిపార్టుమెంటువారు వ్యవసాయమునకు సంబంధించిన పరికరములు చిత్రనములు ప్రదర్శనశాలలో ప్రదర్శించిరి.

రైతు జండాస్థాపన

మధ్యాహ్నం 12 గంటలకు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారు వాఙ్మయోద్ధారక శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు (జమీందారు) గారిని రైతుజండా నెగురవేయవలసినదిగా కోరిన మీదట శ్రీ నాయుడుగారు రైతుజండా నెగురవేసి మహాసభను ప్రారంభించిరి.

స్వాగతోపన్యాసం

ప్రథమమున ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి సూర్యనారాయణచౌదరిగారు సభకు వచ్చినవారికి స్వాగత మర్పించుచు తమ ప్రసంగంలో ఇట్లు చెప్పిరి.

తొమ్మిదేండ్ల క్రిందట ప్రారంభించిన రైతుప్రదర్శనము క్రమక్రమముగా రైతుల ఆదరణ ప్రోత్సాహములవలన అభివృద్ధి పొంది నేటికి ఈస్థితికి రాగలిగినది. ఇది రైతుభావి వృద్ధిని సూచించుచున్నదని వేరుగ చెప్పనక్కరలేదు.

మంచిజాతిపశువులను అందును పూర్వమునుండి చేరుగాంచిన ఒంగోలుజాతి పశువులను వ్యవసాయక వస్తువిశేషమును ప్రోత్సహించుటయే ప్రదర్శనము జరుపుటయొక్క ముఖ్యోద్దేశము. ప్రపంచ ఆర్థికవ్యవస్థ చెడిపోయి ధాన్యపుధరలు పడిపోయినంతనే రైతు నిరుత్సాహపడి పశుపోషణయందును, హెచ్చుపంటలు పండించుటయందును అశ్రద్ధ జూపుటవలన రైతుస్థితిహీనమై దిగజారిపోయినది. గోసంచయము పలుచబారినది. భూదేవి నిస్సారమైపోయినది. పశువృద్ధి పరికరవృద్ధిలేనిది రైతులేడు. రైతులేనిదే లోకములేదు. అందుకొరకే తొమ్మిదేండ్ల క్రిందట యీప్రదర్శనపు ప్రారంభోత్సవము చేసినాము. అప్పటినుండి ఆయేటికాయేడు ప్రథమబహుమతులు పొందవలెనను ఉత్సాహముతో రైతులు పశుపోషణలో శ్రద్ధ జూపెట్టుచున్నారు బహుమతులు పొందుటయే గాక వారిలో కొందరు స్వయముగా కొన్నిచోట్ల ప్రదర్శనములు జరిపించుటకును మన జిల్లాలో నే గాక యితరజిల్లాలలో సైతము అనేకతావులలో యిట్టిప్రదర్శనములు జరుపుటకును మన యీప్రదర్శనము మార్గదర్శియైనదని జెప్పుకొనుటకు మనము గర్వించుచున్నాము.

పశువుల ప్రాముఖ్యం

మనదేశం పాడిపంటలలో తులతూగాలంటే మంచిజాతి పశువులను సంపాదించి ఆబోతులను పోషించుటలోను దూడలనడింపబంలోను పనిచెయ్యటంలోను శాస్త్రయుక్తంగా అనుసరిస్తూ కృషిచెయ్యాలి. అంతేగాని పాడి బాగాయివ్వక పని బాగా చెయ్యని పశువులను అధికంగా దొడ్లలో పెట్టుకోవటం రైతులకు బరువుచేటే అవుతుంది. మనదేశంలో సంఖ్యకు పశువులు హెచ్చుగా వున్నవి. కాని పాడికి పంటకు మాత్రం మనము చెనకబడియున్నాము. మనదేశములో అయిదెకరాలకు మూడుపశువులంటే అమెరికాలో అయిదెకరాలకు రెండు పశువులు మాత్రమే వున్నవి. మనము ఒంగోలుజాతి పశువులనే గాక కంగాయము కాస్సాన్ అమృతసర్ మొదలగు జాతులను గూడా సంపాదించుట లాభదాయకంగా వుంటుంది.

అధ్యక్షోపన్యాసము

తరువాత అధ్యక్షులు రావుసాహెబ్ పాణ్ణకా గోవిందరెడ్డిగారు ఈ క్రింద విధమున ఉపన్యసించిరి.

పశువులు రైతుకు ధనము

రైతుకు పశుధనము ముఖ్యము. అట్టి పశుధనము అభివృద్ధి జేసుకొనుటయందు మా జిల్లా రైతులు అరితేరినవారు. అట్టి వారికి నేను విశేషముగా ఉపదేశించవలసినదియు లేదు. కాని యుద్ధ ఫలితముగా రైతులకు పలెసే రైతునకు ప్రాణప్రదమైన పశువులను గూడ కష్టము వాటిల్లినది. పశుకాపర్లు లేక పొలాలలో గడ్డిమీలవద్ద పశువులకు మేత తక్కువగుట అటుండగా చేమేతవస్తువులు గూడ విపరీతముగా ధరలు పెరిగిపోయినవి. అందుచేత యెక్కువగా పశుధనమును పోషించుసమర్థత తగ్గిపోవుచున్నది. అందు మన పశుపాలనయందు త్సాహముగాని అందుకు కావలసిన లాభముగాని దినదినము దూరమగుచున్నది.

పశువైద్యసౌకర్యాలు

ఇప్పుడు ప్రభుత్వంవారు ఏర్పాటుజేసిన పశువైద్యసౌకర్యములు ఆవగింజలో అర్థభాగము లేదు. ఇట్టి స్వల్పవసతులతో కావలసిన పశుచికిత్స కొనసాగదు. ఆయుర్వేద పశువైద్యమును అభినవసహదేవ శ్రీ ఏజంట్ల శ్రీరాములు చౌదరిగారి పశువైద్యగ్రంథములను పశువైద్య కళాశాల నిర్మాతలతోడ్పాటుతో పశుచికిత్సాలయములను అభివృద్ధిచేయవలయును. ఇంతేగాక రైతాంగమునకు సహాయకారియగు ఇటువంటి ప్రదర్శనములకు ద్రవ్యసహాయముగూడ ప్రభుత్వంవారు గావింపవలెను. ఈ పరిస్థితులను సత్వరము ప్రభుత్వమునకు ఎరుకపడునట్లు రైతులు ఏకీభావముతో ఆందోళన మొనర్చవలెను.

ఒంగోలు జాతిపశువు

పూర్వమొకపుడుఒంగోలుజాతిపశువులకు మా నెల్లూరుజిల్లాలో ఒక ఫారం ఏర్పరచి దానిపై కొన్నిలక్షల ద్రవ్యము ఖర్చుపెట్టిరి కాని నిర్మాయించుకొనిన స్థలము మొదట కొనుగోలైన పశువులు సరియైనవిగావు గనుక సదరు ఫారము అభివృద్ధికాక నిలుపుదల కాబడినది. ఇప్పుడు ఒంగోలు జాతిపశువులకు ఫారములేదు. అది వెలగలమంచి పసరముల బెంపటకు రైతులకు అందుబాటులో అట్టివానిని అమ్ముటకు పౌకర్యములు కలుగజేయుటకై ఒంగోలు ప్రాంతమున రైలునకు సమీపమున ఒక ఫారమును నిర్మించుట అత్యవసరమని మీరందరు ఆందోళన గావించుట యుక్తము. ప్రస్తుతం ప్రజాప్రతినిధులవారిచే నడుపబడక పోయినను ఆందోళనములోని బిగువుతో అడ్వయిజర్ల అనుకూలము సంపాదించుకొనగలమని నా నమ్మకము.

తరువాత రైతు ప్రదర్శనాన్నిగురించి శ్రీ పరూరి రామలింగయ్య (తహసీలుదారు రేపల్లె) గారును తదితరులు పుపన్యసించిరి. శ్రీ॥ శ్రీకవిరాజుశతావధాని త్రిపురనేని రామస్వామి చౌదరి శ్రీ ముళ్లపూడి వెంకటరాయుడు జమీందారుగార్ల మరణమునకు చింతించుచు వారి కుటుంబమునకు సానుభూతిని జూపుచు తీర్మానించిరి.

గుంటూరు సీమ్మరైతుమహాసభా ప్రారంభము

తర్వాత దైవప్రార్థనానంతరంగుంటూరు సీమ రైతుమహాసభ ప్రారంభింపబడెను. వివిధగ్రామములనుండి పలువురురైతులు తమ పశుసంపదతోవిచ్చేసిరి. సభకువచ్చినవారిలో ప్రముఖులు తెనాలి డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. శివశంకరంపిళ్ళై బి. యస్. బి.యల్., డిప్యూటీ సూపరెండెంటు జె. జయరాం, అభినవసహదేవ పశువైద్యాచార్య యేజండ్ల శ్రీరాములు చౌదరి, డిస్ట్రిక్టు మునసబు ఎం. వి. నారాయణరావు డిప్యూటీడైరెక్టరు ఎగ్రికల్చరు శ్రీ టి. బుధవిధేయ రావు నాయుడు, శ్రీ నదలవాడ ఉమామహేశ్వర రావుచౌదరి, శ్రీ గోగినేని రంగనాయకులు చౌదరి ప్రభృతులు సభ నలంకరించిరి. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి సూర్యనారాయణచౌదరిగారు అధ్యక్షులు. శ్రీరావు సాహెబ్ పాణ్ణకా గోవిందరెడ్డి సభా ప్రారంభకులు, శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు బహూకరణాధ్యక్షులు, శ్రీ డిప్యూటీ కలెక్టరు పి. శివశంకరంపిళ్లైగార్లు.

వ్యాయామ ప్రదర్శనం

తరువాత ఎడ్ల పట్లు ప్రారంభింపబడెను. సాయంకాలం గోవాడ గ్రామరైతు బాలురచే వ్యాయామ ప్రదర్శనము గావింపబడినది.

భోజనపు విందు

రాత్రికి ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి సూర్యనారాయణ చౌదరిగారు ప్రముఖులకు తమభవనమునగొప్పవిందు గావించిరి. ఆసందర్భంలో శ్రీమతి శ్రీవిద్య సీతారామమ్మగారిచే రైతు హరికథా కాలక్షేపము గావింపబడెను.

రైతు బుర్రకథలు పోటీలు

రాత్రికి సాహిత్య విద్యాప్రవీణ శ్రీ మిక్కిలినేని భగవంతరావుగారిచే రచింపబడిన బుర్రకథ రైతు కథలుచే జెప్పబడి సభికులనానందపరచెను. రాత్రికి శ్రీ పాలడుగు నాగభైరవ కనకలింగేశ్వరరావుగారిచే రయితు హరికథాకాలక్షేపము గావింపబడెను.

(స్వ. వి.)

ఆర్యవైశ్యమహాసభ కార్యవర్గం

నంద్యాల, మార్చి 8:—

ఆర్యవైశ్యమహాసభ కేంద్రసంఘ సమావేశము అధ్యక్షులగు శ్రీయుత రాజా పెద్ద సుబ్బాయుడుగారి అధ్యక్షతను సోమవారం సాయంత్రమున యిచటి వాసవీ భవనమునందు జరుపబడి కొన్ని తీర్మానములు గావింపబడెను.

ఆర్యవైశ్యమహాసభయొక్క కార్యనిర్వాహక సంఘముగా రాబోవు సంవత్సరమునకు యీ దిగువవారలు యెన్నుకొనబడిరి.

శ్రీయుత కొప్పరపు సుబ్బయ్యశెట్టిగారు (ఉపాధ్యక్షులు) రావుబహదూర్ శ్రీ తుంపూడి భగవంతం గుప్తగారు (ప్రధాన కార్యదర్శి, కోశాధికారి) శ్రీయుతులు యం. వి. గోపాలశెట్టి, కొత్తఅచ్చయ్యశెట్టిగార్లు (సహాయ కార్యదర్శులు) వివిధ జిల్లాలనుండి పదిమంది యితరులు సభ్యులుగా యెన్నుకొనబడిరి.

(స్వ. వి.)

నంద్యాల మునిసిపాలిటి పనివారికి కరువు అలవెన్సు

నంద్యాల, మార్చి 8:—

నంద్యాల పురపాలక సంఘ సమావేశము చేర్మెన్ గారగు శ్రీయుత యెలిశెట్టి కొండయ్యశెట్టిగారి అధ్యక్షతను గురువారం సాయంత్రమున జరుపబడి, యీ పురపాలక సంఘమునందు వుద్యోగము జేయుచున్న స్వీపర్లు, స్కావెంజర్లు మున్నగు నెల 1 కి రు 15 కంటెను తక్కువజీతముగల నౌకర్లకు యింతకుముందు యిచ్చుచుండిన నెల 1 కి రు 2-8-0 అధిక ధరల అలవెన్సు గాక, ఏప్రిలు నెల నుండి అదనముగా నెల 1 కి రు 1-8-0 యిచ్చుటకు తీర్మానించిరి. నెల 1 కి రు 30 కంటెను తక్కువజీతముగల పురపాలకసంఘమందలి ప్రాథమికపాఠశాలల వుపాధ్యాయులకు ఏప్రిలు నెలనుండి నెల 1 కి రు 3 అధిక ధరల అలవెన్సును యివ్వ తీర్మానింపబడెను.

(స్వ. వి.)

నోటీసు

దాట్ల అప్పలరాజుగారి కుమారుడు వీరభద్రరాజునుండి

పెదురుపాక కోట రామచంద్రపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా.

1. కూండ్రపు వెంకన్న కొడుకు నాగన్న, 2. కూండ్రపు రామకృష్ణయ్య భార్య లక్ష్మమ్మగార్లకు, పాల యిడుగపల్లి శివారు జగన్నాధపురం.

ఇందుగపల్లి శివారు జగన్నాధపురం కా॥ దాట్ల నారాయణరాజుగారి కుమారుడు కృష్ణంరాజుగారు మాకు సన్నిహిత వారసులు అయియున్నారు. ఆయనకు ప్రస్తుతము మతిభ్రమము కల్గినది. ఆయన తాలూకు యీ దిగువ ఆస్తులు మీ స్వాధీనములో నున్నవి. ఆయనకు మతిస్థితి తములేని స్థితిలో నుండగా ఆయన ఆస్తులు మీరు అపహరించదలపుద్దేశ్యముతో నున్నట్టు మాకు తెలియవచ్చినది. ఆయన మతిస్థిమితములేని మనిషిఅయి యున్నందున ఆయన వల్ల ఎట్టి లిఖితరూపమైన ఏర్పాట్లు మీరు జరిగించినను అవి చెల్లనేరవు.

2. ఆస్తుల వివరము:-(1) రు. 1200-0-0 నగదు (2) రు 200-0-0 లకు మాతిరేవు చిన నాగన్న కొ॥ అప్పన్న దాట్ల కృష్ణంరాజుగారిపేర వ్రాసియిచ్చిన ప్రాంసరీనోటు. (3) రు 200-0-0 లకు మాతిరెడ్డి చినవాగన్న కొ॥ బాపన్న, నూకరాజు, కన్నయ్యగార్లు దాట్ల కృష్ణంరాజుగారిపేర వ్రాసియిచ్చిన ప్రాంశరీనోటు. (4) రు 200-0-0 లకు మాతిరెడ్డి రామస్వామి కొ॥ కన్నయ్య దాట్ల కృష్ణంరాజుగారికి వ్రాసియిచ్చిన ప్రాంసరీనోటు. (5) రు 150-0-0 లకు భీమవరపుకోట కా॥ పేరిచర్ల నారాయణరాజుగారు, దాట్ల కృష్ణంరాజుగారికి వ్రాసియిచ్చిన ప్రాంసరీనోటు. (6) రు 1000-0-0 లకు భీమవరపుకోట కా॥ అవసరాల సుదర్శన మంగపతిగారుగారు వ్రాసియిచ్చిన స్వాధీన తనఖాపత్రము. (7 ఆవులు మూడు కిమ్మతి రు. 200-0-0. (8) ఎడ్లు రెండు కిమ్మతు రు. 100-0-0 (9) గిత్త మాడిలు రెండు కిమ్మత్తు రు. 100 0-0 పై నదహరించిన రెండవ ఫారా దాసులు ఆస్తులు మీ స్వాధీనములో నున్నవి.

3. సదరు ఆస్తులు ఎట్టి అన్యాక్రాంతము చేయుటకుగాని, ఆధారపర్చి ఏవిధమయిన లిఖితరూపకమైన యేర్పాట్లు జరిగినంటన చెల్లనేరవనియున్నూ, సదరు ఆస్తులు మీ స్వాధీనములో నున్నందున అరికుకు మీరు జవాబుదార్లు అయియున్నారనియున్నూ, ఆయనమతి స్థిమితములేనిస్థితిలో నుండుట వల్ల వాటికి ఎట్టిపెరుపు కలుగచేయరాదని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

పెదురుపాక, 2-3-1943. } ఇట్లు, దాట్ల వీరభద్రరాజు.

ఆనర్సుతో ఉత్తీర్ణుడైనాడు



మొహియుద్దీను చరిత్ర వినండి. అతనికి తలనొప్పి, మందమతితనము వెంట పడేవరకు మంచి అభివృద్ధిలోకి వచ్చేలా స్టూడెంటుగా వుండేవాడు. యెప్పుడూ చదవటం, ఆలోచించటంవల్లనే ఆ జబ్బొచ్చింపతనికి - అందుచేత కొన్నాళ్లు సెలవు తీసుకుని మళ్లీ పని ప్రారంభించే సరికి తలనొప్పి మళ్లీ ప్రత్యక్షం. అతని చదువు పాడైపోయే సమయంలో అతను కృష్చన్ బాబుయొక్క "అనుదిన అల్ప మోతాదు" రహస్యం విన్నాడు. క్రతిరోజు పుచ్చుకోటం ఆరంభించాడు. కని కట్టులాగా పనిచేసింది. మనస్సు నిర్మలంగా వుంది, శరీరం ఆరోగ్యంగా వుంది. సూక్ష్మగ్రాహి ఐనాడు. మొహియుద్దీన్ పరీక్షలలో ఆనర్సుతో ప్యాసైనాడు. అతనిపై యితరులకు ఈర్ష్య పుట్టించు యీ స్థానంలోకి తెచ్చింది కృష్చన్ సాల్ట్సులో అనుదిన అల్ప మోతాదే! మీ రెండుకు వాడి చూడకూడదు?—ప్రొద్దున్నే టీలోగాని, ఒక అర్ధగ్లాసు వేడినీళ్లలోగాని ఒకచిటికెడు వేసుకుని త్రాగితే మీకే ఆశ్చర్యం కల్గునంత అభివృద్ధి కల్గుతుంది.

కృష్చన్ సాల్ట్సు
Kruschen Salts



ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్
బెజవాడ, వారి దివ్యౌషధము.

ఆరోగ్యముగా నుండి సౌఖ్యములను గాపోట్టుకొనుడు

● ప్రతిరోజు వాటర్‌బరీస్ కాంపౌండును సేవించుచు మీ శరీరమును దృఢముగాను, ఆరోగ్యముగాను నుంచుకొనుడు. వాటర్‌బరీస్ సౌఖ్యములు, చిట్టి, పొట్టి జబ్బులు రాకుండా చేయును. భానిలోని లివర్, మూత్రపిండములు బాగుగాను వృద్ధిచేయును. పనిపాటలకు తగిన దృఢత్వమునుగా నుంచును. పురుష కృశించియవకు నరికిపింపకుండు.....మీ ఆరోగ్యమును రక్షించుకొనుటకు నేటినుంచే వాటర్‌బరీస్‌ను సేవించుట ప్రారంభించుడు.



వాటర్‌బరీస్ కాంపౌండు
మిమ్ముల ఆరోగ్యవంతునిగా నుంచును.



మంచి అదృష్టం పోటీ నెం. 38

రూ 15,000 లు ప్రథమ బహుమతి, మద్రాసు పీర్‌డన్ జామర్‌మల్ బ్యాంకు లిమిటెడ్‌లో వుంచిన మా సీట్లు సొల్యూషనుతో సరిగానుండు అలంకరక్షట చతురములు పంపినవారికి. రూ 5000 లు రెండవ బహుమతి, మొదటి రెండువరుసలు రైటుగా పంపినవారికి, రు 3000 లు మూడవబహుమతి, మొదటివరుస రైటుగా పంపినవారికి. రు 1000 లు నాల్గవ బహుమతి, హెచ్చుగా చతురములుపంపినవారికి యివ్వబడును. అంతా రైటుగా ఉన్న ప్రతి సొల్యూషనుకు రు 2000/-ల బహుమతి గ్యారంటీ.

ఆఖరు పోస్టింగు లేది 19-3-43 ఫలితములు 29-3-43

38

ఈ చతురములో 2 మొదలు 17 వరకు గల సంఖ్యలు వాటి అడ్డము, నిలువు, మూలగాను వేసి కూడినచో 38 ముత్తెము రావలెను. ఒక చతురములో ఒకసంఖ్య ఒక్కసారి మాత్రమే వాడవలెను. ప్రవేశ రుసుము మొదటి చతురమునకు రూ 1-0-0 మాత్రమే. ప్రతి 6 చతురములకు రూ 5 లు.

నిబంధనలు:—ఈ చతురములు తెల్లకాగితముమీద వేసి పంపుకొనవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని క్రాసు చేయని పోస్టల్ ఆర్డర్ల ద్వారాగాని పంపవలెను. చతురములతో మనియార్డరు రసీదును, ఫలితములకై చీటి అంటించిన మీ అడ్రసు వ్రాసిన ఒక కవరును జతపర్చవలెను. సామ్ము పంపకుండా చతురములు పంపిన అనుచరులు క్యాన్సిల్ చేయబడును. బహుమతులు పంచిపెట్టు మొత్తము రు 24000 లకు పరిమితము. గాని తిక్కువ కావచ్చును. ఈ కాంపిటీషనుకు సంబంధించినవాటికి మేనేజింగు డైరెక్టరు తీర్పు అంతిమమైనదిగాను పట్టబద్ధమైనదిగా నుండునని తెలుసుకోవలెను. ఈ నిబంధనలను పూర్తిగా అవగాహనచేసుకొనువారే యీందు పాల్గొనవలెను. ఇంకను సంబంధించిన వృత్తకప్రశ్నోత్తరములు జరుపబడవు.

నెం 36A సీలు అన్సరు			
4	11	2	13
7	8	1	14
9	6	15	0
10	5	12	3

చతురములు, మనియార్డర్లు యీక్రింది అడ్రసుకు పంపవలెను.

నేషనల్ కాంపిటీషన్,
12 ఫ్రాన్సిస్ జోసెఫ్ వీధి, (ఎ. పి.) జి. టి. మద్రాసు.

శ్రీ॥ శ్రీ॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశిష్ట వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(పృథమ ముద్రణము)

పద్దెనిమిదు వేల రూ॥ 2-0-0

ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-5-0 పంపిన వారికి ఆన్ రిజిస్టర్డ్ ద్వారా పంపబడును వి పి ద్వారా పంపబడదు

అమ్మువారు

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

DIAMOND READY DYERS

Dye your clothes at home at cheap cost, in fast and shining colours of Blue Pink Saffron Green Yellow, Red Lavender Chocolate, Violet and Black. Any 16 cakes by V P of Rs. two only

Diamond Soap Co., BOMBAY 4

SEX FREE BOOK

"Standard Health gives you sensational information on sex and other topics of vital interest to you"

GREENFIELDS LIMITED SRINAGAR-KASHMIR

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు

కాశ్మీర్
ఒకటే

అన్నిచోట్ల దొరకును.

శ్రీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

పోట్లకు, నొప్పులకు
ఇంతకంటే
మంచిమందు లేదు



లిటిల్స్

ఓరియంటల్ బాం

వాడినంతనే బాధతగ్గును.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మార్చి 8 —
(561 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంములు)

గ్రొత్తరకం పెషిలపప్పు ఆఫీసురకం	81-8-0
,, ,, ,,	
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు	
గలది 1-కి వెలచెక్కురకం	170-0-0
ఎక్సు పెల్లర్	175 0-0
కొబ్బరినూనె 38 పౌనులు గల	
డిబ్బా 1-కి	18-8 9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌ	
నులు గలది 1-వ రకం	200-0-0

చక్కెర

కొనప్పరు	42-1-9 43-11-6

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 8:—		1-0 గం
పవరను 1-కి	(టోకు ధర)	48-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	49 0-0
పెట్లా బంగారు	(తూం)	67 10-0
గోల్డు మూహా తులము 1-కి		67 2 0
సీమ వండి తులము 100-కి	(రేటి)	105-14 0
వెండి తులం 1-కి		1-1 6

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, మార్చి 8 —

జపాను పట్టువలె కనబడునూలు	
(5 పౌనుల కట్ట) రు. ఆ పై	
34/2 నిప్పాన్ చలవరకం	37-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ) స్టాకులేదు	
(150 నెం. 1) జోతి ,,	
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10	
పౌనులకట్ట) బూడిదరంగు	
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	20- 2-0
50 నెం (5 పౌనులు) బూడిదరంగు	28-0 0
80 నెం (5 పౌనులు)	42 0-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	2 -12-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	22-4-0
40 నెం రంగబిలాస్ (10 పౌ)	40-12-0
40 నెం కామధేను (10 పౌను)	40-12-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	28-2-0
80 నెం కోతారి	27-14-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)	27-4-0
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	27-6-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	స్టాకులేదు
80 నెం.	43-8-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ఇతర రకాలు ,,	48-0-0
28 నెం (10 పౌ)	27-0-0
30 నెం ,,	29-8-0
32 నెం ,,	32-8-0

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్టు - సుఖ - చర్మ - బొల్లి

మొదలగు ఏ ప్రకృష్టమైనవి? 22 సంవత్సరముల అనుభవమందుటచే. పట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సనుపెట్టి, వెనకటి రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే

వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (రయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్‌ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రధాన కార్యాలయం: మచిలీపట్టణము

1942 సంవత్సరంలోని అభివృద్ధి గమనింపతగినది.

	31-12-1941 తేదీకి	31-12-1942 తేదీకి
భీమానిధి	1,17,194-6-4	1,71,000
గవర్నమెంటు సెక్యూరిటీలు	1,52,705-0-0	1,90,000
ఖర్చులు (రెన్యూయల్ ప్రీమియంపై)	40%	21%

కంపెనీ పొరుపరితనమును బేరీజు వేయగలరా? కంపెనీ అభివృద్ధికి పొరుపరితనమే ప్రధాన లక్షణము. ప్రధాన నియమము లన్నిటిలోను చురుకుగా పనిచేయగలిగిన పలకుబడిగల ఏజెంట్లు కావలెను.

వివరముల కీ క్రింది చిరునామాకు వ్రాయుడు.

బందరు 22-2-43 } తిల్లాప్రగడ రామారావు, జనరల్ మేనేజరు.

నోటు: ఆఫీసు సదుపాయములకు లోబడి పై అంకె లీయబడినవి.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, మద్రాసు

శ్రీ అగతు సుబ్బారెడ్డిగారు

—( )—

స్త్రీయంగ పోలీసుల వశమైరి

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి, మార్చి 7 —

శ్రీ అగతు సుబ్బారెడ్డిగారు లోగడ తెనాలి స్త్రీ కేసులో సుద్దా యిగా తెనాలి పోలీసువారిచే చేర్చబడి నాటినుండియు నేటివరకు కనుపించక మొన్నటిరోజున తెనాలి తాసీ పోలీసువారి వశమయ్యెను వీరితోబాటు స్వాతంత్ర్య దినోత్సవనాడు జాతీయపతాకస్థాపన గావించిన శ్రీ ఆరుమల్ల బసవ పున్నారెడ్డిగారు గూడ పోలీసువారి వశమయ్యెను ప్రస్తుతం వీరిరువురు తెనాలి సబ్‌జైలులో రిమాండులో నున్నారు.

తూములూరులో అరెస్టులు

తెనాలితాలూకా తూములూరి గ్రామంలో శ్రీ అగతు సుబ్బారెడ్డి (తా॥ కాం॥ కార్యదర్శి)గారి అరెస్టు సందర్భంలో ఆక్షేపించినారని శ్రీ కొల్లి సుబ్బారెడ్డి శ్రీ తియ్యకూర శేషిరెడ్డి శ్రీ తియ్యకూర సుబ్బారెడ్డి శ్రీ రౌతు రాఘవరెడ్డి శ్రీ వెంకటేశ్వర్లు అనువారిని పోలీసువారు బుర్తించి అరెస్టు చేసిరి పైవారందరిని జామీనుపై విడుదల గావించిరి

వల్లభాపురంలో అరెస్టులు

తెనాలి తాలూకా వల్లభాపురం వాస్తవ్యులు శ్రీ వంగా రామలింగారెడ్డి శ్రీ ఆరిగె వెంకటరెడ్డి శ్రీ కూసం వెంకటరెడ్డి గార్లు స్వాతంత్ర్య దినోత్సవసందర్భంలో జాతీయ పతాకోత్సవము గావించినారని తెనాలి తాలూకా పోలీసువారు అరెస్టు గావించిరి పైవారందరిని జామీనుపైవిడుదలగావించిరి వీరిపైని ఇండియా రక్షణ చట్టం ప్రకారం తెనాలి సబ్ మేజిస్ట్రేటుగారి వద్ద కేసున దాఖలు చేసిరి విచారణ నిమిత్తం 11-3-43వ తేదికి వాయిదా వేయబడెను

జామీనుపై విడుదల

తెనాలితాలూకా ఈమని గ్రామంలో గాంధిమహాత్ముని ఆరోగ్యమును గోరుచు, జాతీయ జండా పుర్వోత్సవము గావించిన వారి యడ్లపల్లి కోటయ్య, బందా నియ్యన్న, ఘట్టమనేని వెంకటసుబ్బయ్య గార్లను వల్లభాపురంగ్రామ వాస్తవ్యులు శ్రీ లంకి రెడ్డి సుబ్బారెడ్డిగారిని నేడు జామీనుపై విడుదల గావించిరి

తిరుపతిలో అరెస్టు

తిరుపతి, మార్చి 6 —

శ్రీయుతులు ఏ లక్ష్మీపతిరాజు, యల్ రెడ్డప్పనాయుడు (వంకాయలవారిపల్లె) క వెంకటస్వామి (పులిచర) నిన్నటిదినము తిరుపతి సబ్ మేజిస్ట్రేటు ఆఫీసుయెదుట చట్ట ప్రతికూల నినాదాలచేసిరి వెంటనే పోలీసువారు అరెస్టు చేసిరి వీర్లను రిమాండులో నుంచి యున్నారు

రాజకీయ ఖయిదీల విడుదల

చీరాల, మార్చి 7 —

గత ఆగస్టు అల్లరుల సందర్భమున వెశ రక్షణచట్టముక్రింద గత విధింపబడిన ద్రాక్షారం యల్లంబట్టిగారు తమశిక్ష పూర్తి గావించుకొని విడుదలై నిన్న ఈ పూరికి వచ్చిరి

పై సందర్భములో క్రిందికోర్టు గారిశిక్షను హైకోర్టువారు అప్పీలులో రద్దుచేసినందున క్రియతి నేరెళ్ల సత్యనారాయణగారు శిక్షా విముక్తులై ఈపూరికి వచ్చిరి

ఉరవకొండ గ్రామస్థులపై కేసులో ఛార్జీలు

అనంతపురం, మార్చి 7 —

ఉరవకొండ గ్రామవాసులు పందా నారాయణప్ప, బి నారాయణప్ప మొదలగు వారు అక్రమసంఘముగా ఏర్పడి కుట్రపన్ని 14-8 42 లేదీన బళ్ళ మోటారుకారుకు అగ్గి పెట్టిరని వారిపై నేరమారోపింపబడియుండెను ఇల్లాజడ్జిగారు స్పెషల్ జడ్జిగారి హోదాలో ఎచారణజరిపి నిన్నటినాం ఛార్జి పెట్టకుండా గుంటకల్ బాబాసాబు, కమ్మ గోవిందప్ప, టి రామప్పగారిని మిగిలిన వదలిపెట్టిరి మిగిలిన ఏగురుపైనా దేశ రక్షణ చట్టం సెక్షన్ 38 (ర) క్రిందన, ఐ పి సి 120 (బి) క్రిందన ఛార్జిమోపిరి గురం వెంకన్న అను నతనిపై ఐ పి సి 435 సెక్షన్‌తో గూడ మూడవ ఆర్డినెన్సు 4 వ సెక్షన్ క్రింద ఛార్జి పెట్టబడెను

కేసు మార్చి 16 వ తేదీకి వాయిదా పడినది

చిత్తూరుజిల్లాకు పరిత్తనములు

మదరాసు, మార్చి 8 —

చిత్తూరుజిల్లాలో సుమారు లక్ష యాభై మలయందు మంచిరకము వరి విత్తులను పంచి యిచ్చి, వ్యవసాయము అభివృద్ధి చేయుటకు గాను, వ్యవసాయశాఖా డైరెక్టరుగారు చేసిన సూచనలను ప్రభుత్వంవారు అంగీకరించిరి ఇంగుకుగాను, రు 25,468 లు ఖర్చు చెందు సంస్థానులుగా చేయుటకు అభిమతించిరి

ముస్లింలీగు అధ్యక్షత- జిన్నాగారి ఎన్నిక

లీగ కౌన్సిలులో పంజాబు రాజకీయముల గూర్చి చర్చ

ఢిల్లీ, మార్చి 7 —

అఖిలభారత ముస్లిములీగు కౌన్సిలుసభ నేడు జరిగినపుడు ఎం ఎ జిన్నాగారు, తిరిగి యీ వత్సరం అధ్యక్షులుగ ఎన్నుకొనబడి ముస్లిములీగు అన్నిరాష్ట్రాల శాఖాసంస్థల ఏకగ్రీవంగా వారిని కోరి సూచించినవి

పంజాబు రాజకీయములు

సభలో పంజాబు ప్రధానియగు లెఫ్టినెంటు కర్నలు మలిక్ కిజరు హయతుఖానుగారు పంజాబు శాసనసభయందు ముస్లిము సభ్యులకును లీగునకు గల సంబంధం గూర్చి వివరించి చెప్పిరి పంజాబు ముస్లిము శాసనసభ్యులందరు వీలయినంత త్వరలో ముస్లిములీగు పార్టీని ఏర్పాటుచేసి లీగు విధానమును అనుసరింపవలెనని కోరుచు సుపులానా అబ్దుల్ హమీదుబాదాని గారొక తీర్మానం ప్రతిపాదించిరి

ప్రధాని ప్రసంగం

పంజాబు ప్రధాని దీనిపై నుపన్యసిస్తూ సికందరు, జిన్నా ఒడంబడిక పంజాబులో అమలులో ఉన్నదనియు దానిని దిట్టపరచి మహమ్మదీయులందరి ప్రాతినిధ్యంగల లీగుసంస్థ గౌరవానికి తగినట్లుగ ముస్లిములకు నిజముగ సహాయంచేయునట్లు ప్రయత్నించెదనని వాగ్దానంచేసిరి ముస్లిము సభ్యులు లీగు నిబంధనలకు కట్టుబడియున్నా యూనియనిస్టు పార్టీతో కలసియుండుటకు యీ పార్టీవారు పోరాదనియు సర్ సికందరు జిన్నాగార్లు ఒడంబడియుండిరనిరి సర్ సికందరుగారు చనిపోగానే గవర్నరు తనను పిలచినందున, ముస్లిము సభ్యులందరి అంగీకారాభిమానాలపై తాను ప్రధాన మంత్రిపదవి స్వీకరించితిననియు, లీగు పార్టీ సభ్యులు గూడ అంగీకరించియుండిరనియు, వారి అనుమతిపైనే తాను 6 వ మంత్రిగ మేజరు షౌకతు హయతుఖానుగారిని నియమించితిననియు చెప్పిరి

జిన్నాగారి వైఖరి

జిన్నాగారు మాట్లాడుచు ప్రధాని తన రాష్ట్రంలో నున్న ముస్లిములీగుపార్టిని, భారతదేశంలోనున్న ముస్లిములందరితరపున గల ఏకైక అధికార ప్రాతినిధ్యసంస్థయు ముస్లిములీగు గౌరవమునకు తగినట్లుగ ప్రవర్తించునట్లు పునరుద్ధరించెదనని వాగ్దానం చేసినందున యీ తీర్మానం అనవసరమని చెప్పిరి పంజాబు ముస్లిములీగుపార్టి సరిగా పనిచేయకున్నచో అపుడు వచ్చేసభలో తగుతీర్మానం గావింపవచ్చుననిరి

బాదానిగారు, పంజాబు ప్రధానిపదవి స్వీకరించుటకుముందు జిన్నాగారిని సంప్రదించి యుండవలసినదనిరి తన తీర్మానం పార్టి అభివృద్ధికోసం గావించుచుండగా ఎందుకుపసంహరించుకోవాలో తెలియకున్నదనిరి

"లీగుపార్టి యిదివరకే పంజాబులో వున్న దిగనుక తీర్మానం క్రమవిరుద్ధ మనవసరము" అని జిన్నాగారన్నాక బాదానిగారు ఉపసంహరించుకొనిరి

పాకిస్థాను గూర్చి సింధు అసెంబ్లీ తీర్మానం

సింధురాష్ట్రశాసనసభ్యులలో పాకిస్థాను స్కీము ఆమోదించుచు తీర్మానించబడి నందుకు సంతోషం తెల్పుచు, మవులానా జఫరుల్లా ఖానుగా రొక తీర్మానం ప్రతిపాదించగ అంగీకరించబడెను 18 శతాబ్దముల క్రిందట ఇస్లాము మతం ఇండియాకు సింధురాష్ట్రం ద్వారా వచ్చిందని జ్ఞాపకం చేసి, తిరిగి ఆ రాష్ట్రం పాకిస్థాను జండా ఎత్తుట ముదావహమనిరి

సభా ప్రారంభంలో సర్ సికందరు హయతుఖానుగారి మరణమునకు విచారం వెల్బుచు, లీగునకు వారు చేసిన సేవను కొనియాడుచు తీర్మానించబడెను (అ ప్రె)

రాకపోకలు

మదరాసు, మార్చి 8 —

గవర్నరు పలహోదారు సర్ జార్జి గోర్ గారు నిన్న రాత్రి ఉదకమండలమునకు రివిన్యూ బోర్డు సభ్యుడు సి బి బ్రౌనుగారు నీలమునకు, నెల్లూరి సర్వేయర్ డైరెక్టరు టి జే బాల్లెగారు బెజవాడకు రిజిస్ట్రేషను ఇన్‌స్పెక్టరు జనరలు రా॥ బి॥ హెచ్ కృష్ణమూర్తిగారు పొరనూరుకు రా॥ బి॥ సి కరుణాకరరాయరుగారు మెంగళూరుకు వెళ్లిరి

ఉద్యోగుల మార్పులు

మద్రాసు, మార్చి 8 —

శ్రీ యం కృష్ణమీనవుగారు అనంతపురము జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా నియమింపబడిరి

ఖాన్ సాహెబ్ యం దురానిసాహేబుగారు నెల్లూరుజిల్లానుండి గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా మార్చబడిరి

గుంటూరులో వున్న యస్ టి ఖాన్ ప్రకాశంగారికి నెలబోసంగబడినది

యస్ శేషగిరిరావు (గోకల్ ఫండు అసిస్టెంటు ఇంజనీయరు, బెజవాడ) కాలువల సూపరింటెండెంటుగా మార్చబడిరి

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సీ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులం ఈ మందును ఉపయోగించుటచే గుణము గలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాటీషరిన్. "దీనికి సరియైనమందు లోకములో లేనేలేదు." "హకీమ్ ఎ.ఎచ్. ఖాన్ జమాగిర్ బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

నేను సేటిన్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెదునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వమునుకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని. 7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మరదు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంస్త్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారికి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాలా తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను.

గ్యారంటీ:
ఈమందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:
నరముల బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింపదగినది. మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/-
పై పూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వివరములకు, Manager,
DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, PUNJAB.
దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

మన దేశంలో ఎడున్నర లక్షల గ్రామాలున్నవి. 340 లక్షల కుటుంబాలు గ్రామాలలో నివాసం చేస్తున్నవి. నూటికి తొంబైమంది భారతీయులు గ్రామాలలో నివసిస్తున్నారు. భారత భూమే ఒక బ్రహ్మాండమైన గ్రామమని చెప్పవచ్చును. ఈ గ్రామాలలోనే, ఈ గుడిసెలలోనే, అనేక కాలాలుగా భారతజాతీయ జీవితం పరిణామం చెందుతూవస్తున్నది. ఇంకా అనేక కాలాలపాటు పరిణామంచెందనున్నది. స్వపరిపాలన లభించగానే భారతీయుల ప్రథమ కర్తవ్యం ఈ గ్రామాలను ఉద్ధరించటం. గ్రామీణుల జీవితం వృద్ధిపొందితేనేగాని దేశీయ పరిశ్రమకు మంచి దోహదం కలిగి, దేశీయ సంపదపెంపొందు. భారతీయ పునరుజ్జీవనం గ్రామాలతోటు బాట్లు సంస్కరించటం మీద ఆధారపడి ఉంది. చీనా రష్యాల పునరుజ్జీవనం ఈవిధంగానే సమకూరింది. అనేక వేలమంది విద్యావంతులైన యువతీయువకులు బస్తీలనుండి పల్లెలకు వెళ్లి అక్కడి ప్రజలతో కూడి పాటుపడితేగాని ఈ మహాకార్యం సాధ్యపడదు. ఇది మొక్కవిన పల్లకాదు.

ఇప్పుడూ, ఎప్పుడూకూడా, గ్రామవాసులకు దారిచూపే భారం విద్యావంతులైన మీ పైనే ఉన్నది. కనుక జపానీయులను ఎట్లా నిరోధించాలో గ్రామీణులకు నేర్పండి.

ఎవరికి వారాలోచించుకోండి
అందరూ కలసి పనిచెయ్యండి

అదే దేశీయ యుద్ధ రంగం

CPU—6 B TG

జాదగాండ్ర అరెస్టు

మదరాసు, మార్చి 8:—

పూలంగడి పోలీసుఇన్‌స్పెక్టరు సయ్యద్ హుసేనుగారు జార్జిటవును ఘోషాసాహేబు వీధిలో నొకయిళ్లలో జూదమాడుచుండిన సోము అనునతని మరి 14 మందిని నిన్న అరెస్టుచేసి రూ 35 పైకమును వశపరచుకొనిరి.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములను, భక్తులను, యోగులను సేవించి విజ్ఞాన మార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలందు మహాపండితులైనట్టిన్నీ శ్రీజొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు రచించినారు. దరఖాస్తుతోగాలు. కాలికోబైండు. రు 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకమంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.